RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 12 పేజీలు: 08 గురువారం 26 జూన్ 2025

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



ప్రజా గొంతుక డెస్క్ విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం ఆదేశించారు.విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'




ప్రజా గొంతుక డెస్క్ రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం మొదలు పెడుతున్నాం.. ఈ కార్యక్రమాన్ని 5 వారాలు నిర్వహిస్తాం అన్నారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..జగన్ మాట్లాడుతూ.. రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం మొదలు పెడుతున్నాం.. పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు. పార్టీ జిల్లా అధ్యక్షులు.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తారు. ఆ తర్వాత రెండు బటన్లు నొక్కితే, చంద్రబాబు మ్యానిఫెస్టో, బాండ్లు వస్తాయి. మరో బటన్ నొక్కితే, ఒక్కో కుటుంబం ఎంతెంత నష్టపోయిందో వస్తుంది. రెండో దశలో నియోజకవర్గ స్థాయిలో, మూడో దశలో మండల స్థాయిలో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ. ఆ స్థాయి నాయకుల ప్రెస్కాన్ఫరెన్స్.. నాలుగో దశలో గ్రామస్థాయిలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలి. అందరికీ అర్థమయ్యేలా వివరించాలి. ఇందులో గ్రామ కమిటీలను ఇన్వాల్వ్ చేయాలని సూచించారు.







# చేతులు కలిపిన వ్యాపార దిగ్గజాలు..

ప్రజా గొంతుక డెస్క్ ఇద్దరు పెద్ద దిగ్గజ వ్యాపారవేత్తలు గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ ఓ వ్యాపారం కోసం కలిసి వచ్చారు. ఇంకా ఈ ఇద్దరూ ఓ ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు.దీని వల్ల సామాన్యులు కూడా ప్రయోజనం పొందుతారు. నిజానికి అదానీ కంపెనీ అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ అండ్ ముఖేష్ అంబానీ కంపెనీ రిలయన్స్ మొబిలిటీ బ్రాండ్ అయిన జియో బిపి చేతులు కలిపాయి. ఈ రెండు కంపెనీలు కలిసి ఇంధన అమ్మకాలను పెంచనున్నాయి. మరోవైపు భారతదేశ ఇంధన మార్కెట్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది

# సినీతారల సంసారాల్లో చిచ్చు



ప్రజా గొంతుక డెస్క్ సినీతారల వ్యక్తిగత జీవితాల్లో చిచ్చు పెట్టడం, జడ్జీలు, అధికారులతోపాటు నాయకుల ఫోన్లను కూడా ట్యాప్ చేయడం ద్వారా అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు.

# మూడు కీలక నిర్ణయాలకు ఆమోదం



ప్రజా గొంతుక డెస్క్ కేబినెట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం మూడు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేబినెట్ తీర్మానం చేసిందితీర్మానంలో 1975లో విధించిన ఎమర్జెన్సీని 'ప్రజాస్వామ్య హత్య'గా అభివర్ణించి తీవ్రంగా ఖండించారు. దీనితో పాటు.. పూణే మెట్రో యొక్క ఆగ్రా మరియు ఫేజ్-2లో అంతర్జాతీయ పొటాటో సెంటర్ను నిర్మించడానికి ఆమోదం లభించింది. ఇది కాకుండా, వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రను విజయవంతంగా ప్రయోగించడాన్ని స్వాగతిస్తూ కేంద్ర మంత్రివర్గం తీర్మానాన్ని ఆమోదించింది.




# చర్చకు సిద్ధం..

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదాం అంటున్నారని.. ఎక్కడికి రమ్మంటావో చెప్పు తాను సిద్ధమని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రతి సవాల్ విసిరారు. ఏ టీవీలో కూర్చుందామో, ఎక్కడ మాట్లాడుదామో చెప్పు తాను సిద్ధం... రేవంత్‌రెడ్డి వస్తారో, మహేష్ కుమార్ గౌడ్ వస్తారో చెప్పాలని ప్రతి సవాల్ చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 26 జూన్ 2025

# ఇందిరమ్మ ఇండ్లలిస్టు ప్రకటించాలి....సీపీఎం



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 25నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గంమండలంలోని,నిడమానూరు,సూరేపల్లి,వల్లబా పురం,ఎర్రబెల్లి, గ్రామాలలో మొదటి విడతలు ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లిస్టును వెంటనే ప్రకటించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. ఆయా గ్రామాలలో అర్హులను గుర్తించి ఆ లిస్టును జిల్లా అధికారులకు సకాలంలో చేరవేయడంలో ఆలస్యం కారణంగా మొదటి విడతలో మండలంలోని పై నాలుగు గ్రామాలలో లబ్ధిదారుల ఎంపిక లిస్టు రాలేదని వారన్నారు. ఎన్నో ఆశలతో లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి ఎదురుచూస్తున్నారని, అధికారుల, స్థానిక అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్యం సమన్వయ లోపం కారణంగా అర్హులైన నిరుపేదలు నష్టపోతున్నారని వారన్నారు. కోటి ఆశలతో ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులు ఎదురుచూస్తున్నారని, ఎంపిక చేసిన లబ్ధిదారుల లిస్టును వెంటనే విడుదల చేసి మిగిలిన గ్రామాల మాదిరిగానే మండలంలోని ఆ నాలుగు గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి అర్హులైన పేదలను ఆదుకోవాలని కోరుతూ బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆగిపోయిన నాలుగు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని తిరిగి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి లబ్ధిదారుల పేర్లను ప్రకటించాలని కోరారు, ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఎంపిక చేయబడిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కు బిల్లుల చెల్లింపులు ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా చూడాలని, పైరవీలకు,అధికార పార్టీ నాయకులకు అవినీతి అక్రమాలకు చోటు లేకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొలని, ఉన్నతా అధికారుల పర్యవేక్షణలో కొనసాగాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత టీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, ఒక ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు కాపురాలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంచెం శేఖర్, వింజమూరు శివ, ముత్యాల కేశవులు కొండేటి సైదులు, వింజమూరు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నవీన్ గుప్త.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 25: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు పులిమామిడి నవీన్ గుప్తా, శాసనసభ ఎన్నికలలో, మరియు జిల్లా పార్లమెంట్ ఎన్నికలలో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశాడని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ మండల వ్యాప్తంగానే కాకుండా, నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా అతి తక్కువ సమయంలోనే పేరు ప్రఖ్యాతలు పొందిన వ్యక్తిగా పులిమామిడి నవీన్ గుప్తా పేరు సంపాదించాడు. మండల వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అర్హులైన లబ్ధిదారులైన, ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఇవ్వడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పోయి, పార్టీ ప్రతిష్టకు, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు నవీన్ గుప్త గ్రామాల వారిగా, నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డికి, మరియు మాజీ ఎమ్మెల్యే చిలుమల మదన్ రెడ్డికి సన్నిహితుడిగా ఉంటూ కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు నెరవేరేస్తున్న హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించడంలో ముందున్నాడని చెప్పుకోవచ్చు. భవిష్యత్తు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏ పదవి ఇచ్చిన, పార్టీకి విధేయుడిగా పని చేస్తానంటున్నాడు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమ పార్టీ అని నవీన్ గుప్తా అన్నారు. అనునిత్యం మండల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.



## మోడీ ప్రభుత్వం సంకల్పంతో సహకారం
# కార్యక్రమంలో బీజేపీ రచ్చబండ

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్)జూన్ 25 భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు మోడీ ప్రభుత్వం సంకల్ప సహకారం కార్యక్రమంలో భాగంగా మల్దకల్ మండలం మంగంపేట గ్రామంలో కేంద్రంలో పార్టీ భాగంగా బిజెపి మండల అధ్యక్షుడు బి తిరుపతిరెడ్డి గారి అదేశంతో మంగంపేట గ్రామంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదిగా జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎ వి రెడ్డప్ప ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పరిధిలో అనేక చారిత్రాక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అందులో భాగంగానే లిఆర్టికల్ 370 రద్దు అలాగే భవ్యమైన రామమందిరం నిర్మించడం, జరిగింది త్రిబుల్ తలక్ రద్దు, జాతీయ రహదారులు, మేకిన్ ఇండియా, మెడిన్ఇండియా, ప్రధానమంత్రి అవజ్యోజన, స్థానికసంస్థలకు నేరుగా భారీగా నిధులు, స్వచ్ఛభారత్,రక్షణరగం పటిష్టం, ఎస్సీ వర్గీకరణ ఉచితరేషన్ ఆయుష్మాన్ భారత్ పాకిస్తాన్ యుద్ధం ఆపరేషన్ సింధూర్, విశ్వకర్మ యోజన ,స్వదేశీ వస్తువులు వాడకం ,నుండి యూపీఐ సేవలు , అవినీతి లేని ప్రభుత్వం, ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్నాం దేశ భద్రత డిజిటల్ ఇండియా ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు ప్రజలకు అందుతున్నాయి. ఈ కార్యక్రమంలో బూత్ అద్యాక్షులు జయ్యన్న మరియు గ్రామస్తులు బి గోపాల్ జె కె జనార్ధన్ ఎ గోపాల్ కె గోపాల్ అంజనేయులు బలరాముడు దుబ్బన్న ఈరన్న హరికృష్ణ నవీన్ రంగస్వామి తదితరులు పాలుగోన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ ఉద్దీన్



ప్రజాగొంతుక /మెదక్ ప్రతినిధి జూన్ 25 కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ ఉద్దీన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ,నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు బేడీలు వేశారు,నేడు అదే రైతులకోసం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ ఉద్దిన్ అన్నారు. దానిలో భాగంగానే ఇప్పటి వరకు రైతుల కోసం 1.04 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు.ముఖ్యంగ సన్నబియ్యం ధాన్యం కొనుగోలు, వరికి బోనస్ కు 43 వేల కోట్లు ఖర్చు చేసిందనీ తెలిపారు, అలాగే ఉచిత విద్యుత్ కోసం 16 వేల కోట్లు వెచ్చించిందని తెలిపారు, రైతుల పంట రుణమాఫికి 21 వేల కోట్లు రూపాయలు కేటాయించి,25 లక్షల రైతుల కుటుంబాలకు వెన్నుగా నిలిచిందన్నారు,రైతు భరోసాకు 9వేల కోట్లు కేటాయించడంతో పాటు, పంట పండించే ప్రతి ఎకరాకు 6 వేల రూపాయల చొప్పున అకౌంట్ లో వేయడం జరిగింది.రైతు బీమా కు 2వేల కోట్లు వెచ్చించారు, అలాగే పంట నష్ట పరిహారానికి 260కోట్లుఖర్చు చేసిందనీ తెలిపారు.

## ఆపదలో ఉన్నవారికి ఆసరైన
# సీఎం రిలీఫ్ ఫండ్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న పదో వార్డులో మరియు ఒకటవ వార్డులో లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో బుధవారం నాడు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 60000 రూపాయలు సంత్ర పాండు కు మరియు సుర్కంటి చిన్న వెంకటరెడ్డి కి 48000 రూపాయలు చెక్కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహాగౌడ్,ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ కోరుకొని లింగస్వామి మరియు పదో వార్డు మాజీ కౌన్సిలర్ అరుణ బాలకృష్ణ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప రాజు 11వ వార్డు అధ్యక్షులు గోష్క వినయ్ సీనియర్ నాయకులు పాక చిరంజీవి చింతల మహేందర్ తూర్పునూరు రవి గౌడ్ ఊదరి యాదయ్య బాలకృష్ణ చాంద్ పాషా గుర్రం పాండురంగం జాల శ్రీకాంత్ మధు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణ స్వామి దేవస్థానం నందు
# అన్నదాన కార్యక్రమం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి /ప్రజా గొంతుక/ జూన్ 25 జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోని పల్లి గ్రామంలోశ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు నేడు అమావాస్య సందర్భంగా దేవాలయ సన్నిధానంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అవుతారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి భక్తులకు సహకా రంతో ప్రతి అమావాస్య ప్రతి శనివారం రోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించారు. అన్నదాత సద్దలోని పల్లి గ్రామానికి చెందిన నివాసి అయిన తిప్పి గొండోలు గోత్రం గుడిసె రామ గోవిందు తండ్రి గుడిసె ఎర్రన్న లు స్వామివారికి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ స్వామి పూజారి అర్చకులు, పూజారి కృష్ణయ్య మరియు పూజారి పాండురంగ స్వామి అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 25 :మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామానికి చెందిన సీఎంరిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు,చింతల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కుల్ల బాలకృష్ణ 19,000 వేల రూపాయలు మరియు కుల్ల అఖిల 27,000 వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో సికేఆర్ యువసేన సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## నల్లగొండ ప్రకాశం బజారులో
# మెడికల్ ఏజెన్సీలో అగ్నిప్రమాదం



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్:25నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్ లోని మెడికల్ ఏజెన్సీలో భారీ అగ్ని ప్రమాదం మంటలను అదుపులో తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బందినల్గొండ జిల్లా ఫైర్ స్టేషన్ సిఐ. సత్యనారాయణ రెడ్డి,. నకిరేకల్ సీఐ సాయి దీపక్,మరియు పోలీసు సిబ్బంది మరియు ఇబ్రహీంపేటకు చెందిన ఎండి ఆర్ ఎఫ్ అపదమిత్ర కందుల శివ కుమార్ మంటలను అదుపు చేశారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మాజీ ప్రధాని వీపీ సింగ్ జయంతి ఘనంగా

## నిర్వహించిన మంచిర్యాల బీసీ జేఏసీ నాయకులు





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల బుధవారం ఐబి చౌరస్తాలో మాజీ ప్రధాని బిసి రిజర్వేషన్ల ప్రధాత వీపీ సింగ్ గారి జన్మదిన వేడుకలను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఒడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తి అయినప్పటికీ వీపీ సింగ్ దేశంలోమండల్ ఉద్యమాన్ని సందర్భంగా ఈ దేశంలో ఉన్న అట్టడుగు వర్గాలైన బీసీలకు బీపీ మండల్ యొక్క 40 సిఫార్సులను అమలు చేయడం కోసము తీవ్రంగా ప్రయత్నించడం జరిగింది. అప్పుడున్న బిజెపి పార్టీ బిసి మండల్ సిఫార్సులను తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది. అయినా కూడా వీపీ సింగ్ విద్యా,ఉద్యోగ, ఉపాధి రంగాలలో 27% రిజర్వేషన్లు అమలు చేస్తూ పార్లమెంట్లో తీర్మానం చేసి బీసీలకు 27% శాతం రిజర్వేషన్ అమలు చేయడం జరిగింది. ఇప్పటివరకు మన బీసీలు రిజర్వేషన్లు అనుభవిస్తున్నామంటే వి పి మండల్ యొక్క కృషి ఉన్నదని అన్నారు. అప్పుడు బీపీ మండల్ సిఫార్సులను వ్యతిరేకించిన బిజెపి పార్టీ ఇప్పుడు బీసీల పైన కపట ప్రేమను నటిస్తూ ఉండడం బీసీ లందరూ గమనిస్తున్నారని బీసీలపైన చిత్తశుద్ధి ఉంటే బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా మండల్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కేంద్రంలో ప్రభుత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా బీసీలకు 50 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించి వారి యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, అర్కాల రాజన్న, వేముల కిరణ్, వేముల అశోక్, బీసీ యువజన నాయకులు పెద్దల చంద్రకాంత్, ఎండీ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు



# ఆర్యవైశ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చౌటుప్పల్ మండల్ ఆర్యవైశ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున అమావాస్య సందర్భంగా బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచి కంటి భాస్కర్ గుప్తా హాజరై తన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు మంచి కంటి భాస్కర్ గుప్త మాట్లాడుతూ చౌటుప్పల్ మండలం ఆర్యవైశ్యులందరూ కలసి ప్రతి అమావాస్య రోజున అన్నదానం చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల్ ఆర్యవైశ్య అసోసియేషన్ అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త, నాంపల్లి శ్రీనివాస్,తడకమళ్ళ శ్రీనివాస్,రామిశెట్టి ప్రభాకర్ దాచేపల్లి శ్రీనివాస్ రామ్ శెట్టి ప్రభాకర్ దాచేపల్లి రాజు దాచేపల్లి విజయ్ ఊర కృష్ణమూర్తి కామ్ శెట్టి వెంకటేశ్వర్లు శోభన్ బాబు నీలా రమేష్ చెరుకు అశోక్ తాడిశెట్టి వెంకటేశ్వర్లు వెంకటయ్య కటకం ప్రశాంత్ వెంకన్న రవి జువెలరీ సముద్రాల సత్యనారాయణ చంద్రయ్య వెంకటేష్, సీతారాములు శీను అశోక్ భాస్కర్ విజయ్ సత్యనారాయణ రాంబాబు దాచేపల్లి రావు దే పెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చెన్నూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న

## కార్మికశాఖ, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి









ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో బుధవారం కార్మిక శాఖ%à% మైనింగ్ శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి చెన్నూరు పట్టణంలో సుమారు 34 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినారు దానికి ముందు పాత బస్ స్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళుల ు అర్పించిన అనంతరం రైతు భరోసా సంబురాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం కార్యకర్తల తో పాల్గొన్నారు మండలంలోని సుబ్బరాంపల్లి, కిష్టంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసినారుందజేశారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మార్నింగ్ వాక్ లో సమస్యలు తెలుసుకొని అన్ని పూర్తి చేస్తున్నానుచెన్నూర్ మున్సిపాలిటీలో ప్రతీ వార్డుకు సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగింది 30 కోట్ల రూపాయల నిధులతో అమృత్ పథకం ద్వారా మంచి నీటి పంపిణీ చేస్తాము అనిఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నాముఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా నిధులు మంజూరు చేయడం జరుగుతుంది 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల నిధులతో రైతు భరోసా ఇవ్వడం జరిగింది రైతుల ఖాతాల్లో టింగ్ టింగ్ అని డబ్బులు జమ కావడం జరిగింది. అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



# మెగా వైద్య శిబిరం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని దూర ప్రాంతం దామెరవాయి గ్రామం, ఇటీవల ఒక అరుదైన మానవీయ వైద్య సేవా కార్యక్రమానికి వేదికైంది. ఆధునిక వైద్య సదుపాయాలు లేని ఈ గిరిజన గ్రామంలో, డాక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ద్వారా, 60 మందికి పైగా వైద్య నిపుణులు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో 300 కుటుంబాలకు చెందిన 1500 మందికి పైగా గ్రామస్తులు వైద్య పరీక్షలు, ఆరోగ్య సలహాలు, ఉచిత మందులు పొందారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ వైద్యుల సేవలతో లబ్ధిపొందారు. వైద్యులు ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని నిశితంగా పరిశీలించి, అవసరమైన మందులు, సూచనలు అందించారు. ఫోటోలలో కనిపించినట్లు, చిన్నారుల ఆరోగ్య తనిఖీలు చేయడంలో డాక్టర్ల మానవీయత, వృద్ధులను ఓదార్చడంలో వారి బాధ్యతాభావం ప్రతి క్షణంలో దర్శించబడింది. ఈ శిబిరం ద్వారా గ్రామస్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెరిగింది. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన డా. యం. రాజీవ్, ఎం.డి. (పల్మనాలజి %-% ఉస్మానియా) మాట్లాడుతూ "సామాజికంగా వెనుకబడిన ప్రజలకు సేవ చేయడం మా బాధ్యత మాత్రమే కాదు, గర్వకారణం కూడా. ప్రజల ఆదరణ మాకు మరింత సేవాస్ఫూర్తి కలిగించింది," అని పేర్కొన్నారు. వైద్య విద్యార్థులు, యువ డాక్టర్లు కలిసి నిర్వహించిన ఈ శిబిరం గ్రామస్థుల జీవితాల్లో నూతన ఆశను నింపింది. ప్రభుత్వ వైద్య కళాశాలల భాగస్వామ్యంతో ఇలాంటి కార్యక్రమాలు సమాజ ఆరోగ్య పరిరక్షణకు ఎంతో అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డా. నరేష్, పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటే యుద్ధమే

### అసెంబ్లీలో తీర్మానం చేసిన బీసీ బిల్లుకు గవర్నర్ ద్వారా జీవో తీయాలి పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి అసెంబ్లీలో చేసిన బిల్లుకు గవర్నర్ ద్వారా జీవో తీయాలన్నారు రామన్నపేట సుభాష్ సెంటర్లో నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీ ప్రకారం పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. అలాగే కామారెడ్డి డిక్లరేషన్ హామీను అమలు చేయాలని లేకుంటే యుద్ధమే ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్నారు. 60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా 12 శాతం దాటలే ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవీక న్యాయం ఎమ్మెల్యే లు మీరే ఎంపీ లుమీరే మంత్రులు మీరే ముఖ్యమంత్రి మీరే,బీసీలు సర్పంచులు ఎంపిటిసి లు జెడ్పిటిసి లు అయితే ఓర్వలేరా బీసీ రిజర్వేషన్ పెంచుటకు న్యాయపరమైన చిక్కులు ఎలాంటివి లేవన్నారు రాజ్యాంగం లోని 253 డీ6 టి6 ప్రకారం స్థానిక సంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు ఖరారు చేసుకోవచ్చని ఉన్న బీసీలు రాజకీయంగా ఎదగకూడదనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు పక్క రాష్ట్రం బీహార్లో 69 శాతం తమిళనాడులో 70% అమలవుతుంటే ఇక్కడ ఎందుకు సాధ్యం కాదన్నారు హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే..కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో పెట్టిన బీసీ బిల్లుకు జీవో తీసి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, మహిపాల్ రెడ్డి,మోట నవీన్ కుమార్,పులిగిల్ల కృష్ణయ్య, ఆకిటి శివ,మోటి శివ,సాయి, మల్లేష్, విష్ణుమూర్తి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో

## ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల ధర్మ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో రఘు థియేటర్ మెయిన్ రోడ్ లో తాళ్లూరి. డాక్టర్ రంగా ఇంటివద్ద. శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం అంగరంగ వైభవంగా భక్తుల సమక్షంలో జరిగింది. శ్రీ హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం ఒకరి ఇంటి వద్ద జరుపుకోవాలని మన సనాతన ధర్మాన్ని మనం కాపాడుకోవాలని. చర్ల మండల ధర్మ రక్షణ కమిటీ వచ్చిన భక్తులకు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 26 జూన్ 2025

# ప్రజాకళలకు మెట్టినిల్లు చౌటుప్పల్

## పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం ప్రజా కళలకు మెట్టినిల్లు చౌటుప్పల్ మండలం అని పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ప్రజానాట్యమండలి చౌటుప్పల్ మండలం గౌరవ అధ్యక్షులు గోశిక కరుణాకర్లుఅన్నారు. బుధవారంరోజున చౌటుప్పల్ మండలంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ప్రజానాట్యమండలి మొదటి మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాలు, కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి నెలకు 5000 రూపాయలు పింఛను ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జులై ఆఖరి మాసంలో జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు కాలుకు గజ్జ కట్టి చేత డప్పు పట్టి భుజాన గొంగడి వేసి పాలకుల విధానాలను ఆటపాటల ద్వారా కళాకారులను సమీకరించి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి,సిఐటియు సీనియర్ నాయకులు ఎండి పాషా, నందీశ్వర్ రైతు సంఘం నాయకులు బొడ్డు అంజిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గంగాదేవి సైదులు పాల్గొన్నారు. మహాసభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్.కె మదర్ పబ్బతి పుల్లయ్య ఉపాధ్యక్షులుగా మాంద్ర లింగస్వామి,ఎండి హమీద్, తిరుమలేష్, సహాయ కార్యదర్శులుగా బిక్షపతి, బూడిద లింగస్వామి నక్క లింగస్వామి. కమిటీ సభ్యులుగా, గిరి సార్,మీసాల లింగస్వామి, పబ్బు వంశీ, శ్రీను, చీమ కళ్ళ శ్రీను చెక్క శీను ఎన్నుకోవడం జరిగింది.




## సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కి తాండూర్ మండల శాఖ సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్తాండూర్ బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ భగత్ సింగ్ భవన్లో పార్టీ మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిగం సంతోష్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ రెండోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోబడినందుకు శలువతో ఘనంగా సన్మానించినారు అనంతరం రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ రెండోసారి నా మీద నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలని గెలుపే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగ పనిచేయాలని కోరినారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు సకాలంలో అమలు చేయాలని ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము బిజెపి ప్రభుత్వం కేంద్రములో ప్రజా వ్యతిరేకత విధానాలను వెంటనే నిలిపివేయాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండు బానేష్ ఎక్స్ ఎంపీపీ కామెర మల్లయ్య మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్ మలిశెట్టి సత్యనారాయణ పట్టి శంకర్ వాసాల నాగరాజు కురిసింది తిరుపతి దాసరి లక్ష్మి పుట్ట భీమక్క సముద్రాల ఆనంద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## లా సెట్‌లో 1166వ ర్యాంకు సాధించిన డాక్టర్ రాజీవ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- వైద్యవృత్తిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ యం.రాజీవ్ తాజాగా నిర్వహించిన లా సెట్ పరీక్షలో 1166వ ర్యాంకును సాధించారు. దీనితో ఆయన న్యాయవిద్యలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. డాక్టర్ యం.రాజీవ్ తన మెడికల్ సేవలతో ఇప్పటికే అనేకరికి మెరుగైన చికిత్సను అందించారు. ఇప్పుడు న్యాయవిద్యను అభ్యసించాలనే ఆసక్తితో లా సెట్ పరీక్ష రాశారు. ఆయనకు వచ్చిన ర్యాంకుతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ అవకాశం ఉండే అవకాశం ఉంది. వైద్య, న్యాయ రంగాలిద్దరికీ సేవ చేయాలన్న ఆయన ఆశయాన్ని అందరూ ప్రశంసిస్తున్నారు. రెండు విభిన్న రంగాల్లో సేవలందించాలన్న ఉద్దేశంతో డాక్టర్ యం.రాజీవ్ తీసుకున్న నిర్ణయం యువతకు ప్రేరణగా నిలుస్తుందంటున్నారు.

## రామన్నపేట నియోజకవర్గ సాధనే మన లక్ష్యం

### రామన్నపేట అఖిలపక్ష నాయకుల డిమాండ్.




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్రహదారి బంగ్లాలో జరిగినటువంటి అఖిలపక్ష నాయకుల రౌండ్ టేబుల్ తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు రెబ్బస రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామన్నపేట పాత నియోజకవర్గ కేంద్రం తిరిగి పునరుద్దరించాలని ,అదేవిధంగా రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ వంద పడకల హాస్పిటల్ గా చేయాలని ఈ రెండు డిమాండ్ల మీద తెలంగాణ ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో వివిధ పార్టీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది, ఈ రౌండ్ సమావేశంలో అఖిలపక్ష నాయకులైన సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్,బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేష్ ,తెలంగాణ ఉద్యమకారుల మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్ కె చాంద్, టిడిపి మండల కన్వీనర్ ఎండి ఫజల్,డిఎస్పి మండల అధ్యక్షులు నల్ల నరేందర్, బీఎస్పీ మండల నాయకులు గూని రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి శంకరయ్య , మాజీ యంపిటీసి సాల్వేరు అశోక్,తెలంగాణ ఉద్యమకారులు బొడ్డుపల్లి లింగయ్య,గంగపురం యాదయ్య ,పిఆర్పిస్ పార్టీ వరకాల గోపాల్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు రామోజీ నరసింహచారి, వీరమల్ల ముత్తయ్య ,పెండెం రవీందర్, ఏఐటియుసి మండల అధ్యక్షులు బత్తుల సత్తయ్య, టిఆర్ఎస్ మండల పట్టణ కార్యదర్శి మిర్యాల మల్లేష్, తెలంగాణ ఉద్యమకారులు గౌలుసుల ప్రసాద్, డిఎస్పి మండల నాయకుల అశోక్, తెలంగాణ ఉద్యమకారులు ఇమామ్,టి ఎన్ ఎస్ ఎస్ నియోజవర్గం నాయకులు నకిరెగంటి గణేష్ తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు నోముల శంకర్, మండల పత్రికా విలేకరులు పాల్గొన్నారు..ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించి రామన్నపేటని నియోజవర్గం గా ప్రకటించేంతవరకు ,100 పడకల హాస్పిటల్ అయ్యేంతవరకు విడతల వారిగా ఉద్యమకారణ ఉంటుదని ఈరౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు, అఖిలపక్ష నాయకులు మరియు మండలంలోని మాజీ సర్పంచులు,మాజీ యంపిటిసిలు నియోజకవర్గ సాధన కోసం పోరాటంలో పాల్గొనాలనుకునే నాయకులకు, మేధావులకు, యువతకు, విద్యార్థులకు,అందరికి ఆహ్వానం పలుకుతూ జూలై ఒకటవ తేది మంగళవారం రోజున తిరిగి సమావేశం ఉంటుంది కావున అందరు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం గా రేవంత్ సర్కార్

## అంబరాన్నంటిన రైతు భరోసా సంబరాలు.



ప్రజాగొంతుక న్యూస్ / మద్దూరు మండలం (ఏలూరి, బాలకృష్ణ)సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రం అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి ఆదేశానుసారం,"రైతు భరోసా



సంబరాల్లో,"మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం గారిఆధ్వర్యంలో,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో రైతులతో పెద్దఎత్తున రైతు భరోసా సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించినారు,ఇచ్చిన మాట తప్పకుండా రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు , రైతు రుణమాఫీ చేసినందుకు మద్దూరు మండల ప్రధాన కేంద్రము చౌరస్తా దగ్గర సీఎం రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క , జనగామ డీ సి సి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గార్ల చిత్రపటానికి మంగళవారం రోజున పాలాభిషేకం చేశారు,ఈ సందర్భంగా మేక మల్లేషం గారు మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గార్లకి రైతుల పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు,ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు.గతంలో ఎకరాకు 10 వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున సాగు చేసిన ప్రతి వ్యవసాయ భూములకు అందిస్తుందని అన్నారు,ఈ నెల 16 వ తేదీన నిధుల విడుదల ప్రారంభించి నేటికి 100 శాతం వ్యవసాయ భూములకు రైతు భరోసా నిధుల విడుదల పూర్తి చేసి రైతుల మొఖలలో కాంగ్రెస్ ప్రభుత్వం సంతొషాన్ని నింపిదని అన్నారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కమిటీ జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముస్యాల మనోహర్, %ఖాజా% మాజీ చైర్మన్ కామెడీ రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, మద్దూరు మండల మాజీ ఎంపీపీ మఠం భద్రయ్య, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ బచ్చల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు షౌకత్ బాయ్, మహమ్మద్ తాజ్ భాయ్,ఇట్టబోయిన కనుకచంద్రం, ముంతాజ్ భాయ్, పుల్లూరి రాజు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొని ఆనందంతో పెద్ద ఎత్తున ఇ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ విస్తృత సమావేశానికి విచ్చేసిన అతిధులకు స్వాగతం పలికిన...

### - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 25 (ప్రజా గొంతుక ):జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు హరిత హెూటల్ నందు ఏర్పాటు చేసిన గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేసిన ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎంపి విశ్వనాథ్,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్,రాష్ట్ర క్రిష్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మరియు వెంకటేష్ లకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్. కేశవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్, ఓబిసి సెల్ అధ్యక్షుడు నల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# ప్రతి ఒక్కరికి ఈత నేర్పించాలని దశబ్దాలనుండి విజ్ఞప్తులు






కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ నాయకులు సామాజిక పర్యావరణ ప్రేమికులు కోలా రవీందర్ ముదిరాజ్ కొన్ని సంవత్సరాలనుండి చిన్న నుండి పెద్దల వరకు చెరువులలో వరదలలో కాలువలలో పారుతున్న జలాశయాల్లో ఈత కొట్టడం అవగాహన లేక ఈత నేర్చుకోలేక చాలామంది కొన్ని కొన్ని సందర్భాల్లో తెలియక మృత్యువాతకు బలి అయిపోతున్నారని సమాజంలో ప్రతి ఒక్క కుటుంబానికి ఉపయోగపడే మంచి విషయాన్ని ఎన్నో సార్లు స్థానిక అధికారులకు ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీ లకు ప్రభుత్వ అధికారులకు వందలసార్లు విజ్ఞప్తులు చేసినా సరైన నిర్ణయం తీసుకోవడం లేదని పర్యావరణ ప్రేమికులు సామాజిక వేత్త కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీసీ సీనియర్ నాయకులు కోలా రవీందర్ ముదిరాజ్ వాపోయారు.ఇదే విషయాన్నిజ్యోతిరావు పూలే భవన్లో ఈత ఒక సాధనమని ఈతను పాఠ్యంలో చేర్చాలని ఈత సాధన తెలియక ప్రతి ఏటా ఉమ్మడి రాష్ట్రంలో 1000 నుంచి 1500 మంది విద్యార్థులు చనిపోతున్నారని ఈతను పాఠ్యాంశంలో చేరుస్తూ ఈత వచ్చిన వారికి రెండు మార్కులు వచ్చే విధంగా ఇంట్లో ఉన్న ఇంకుడు గుంత ఉన్న రెండు మార్కులు వచ్చే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని పొడుపు కథ రూపంలో 30 మంది జిల్లా కలెక్టర్కు గత ముఖ్యమంత్రులకు కి ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు విజ్ఞప్తి ఇవ్వడం జరిగిందన్నారు.అయినా ఇంతవరకు అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరం విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఎలా చెప్పాలంటే ఈత వచ్చినవారు నోటితో నీళ్ళు చిమ్ముతాడు కాళ్లు చేతులు నీళ్లపై కొడతారు ఈదుకుంటూ పైకొస్తారని చెప్పాలి ఈత రానివారు నీళ్లు తాగుతారు భయంతో చేతులు పైకి కాళ్లు కిందికి పెట్టి చనిపోతారు అని పిల్లలకు ఉపాధ్యాయుడు చెప్పాలి ఎవరైనా వెళ్లి లీలల్లో మునిగిపోతూ ఉంటే లాగడానికి ప్రయత్నం చేయడానికి ముఖ్యంగా అక్కడ గట్టు పైనున్న వారు ఒక ధోతి గాని చున్ని గాని తాడు కానీ అందించే ప్రయత్నం లేదా జుట్టు పట్టి లాగాలి ఈ తరాని వారు దిగితే లాగడానికి ప్రయత్నం చేస్తే మిమ్మల్ని కూడా పట్టుకొని మునిగిపోయే ప్రమాదం ఉంటుందని విద్యార్థులను చెప్పాలి ఎవరైనా ఈత నేర్చుకోవాలంటే పెద్దలను తీసుకెళ్లి ఒక ట్యూబ్ గాని ఒక కర్ర గాని తాడు గాని కట్టుకొని నేర్చుకున్న తర్వాతనే నీటిలో దిగాలని పెద్దలు చెప్పాలి మరి ఉపాధ్యాయులు కూడా విద్యలో బోధించేటప్పుడు ఇతరనిదే నీటిలో దిగరాదని ప్రమాదమని ఈత వచ్చిన నీళ్లు స్పీడ్ గా ఉన్నప్పుడు ఈత కూడా పనిచేయదని చెప్పాలి అలా చెప్పకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు నీటి దగ్గరికి వెళ్లి కప్పలు చాపలు ఈ దిగినట్లుగా ఇదు తమని దిగి చనిపోతున్నారు ఇట్టి విషయమై 20 సంవత్సరాల పోరాటం మొదలు ఇప్పటివరకు కూడా ఎన్నో వినతిపత్రలు ఇవ్వడం జరిగిందని విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చినట్లయితే ప్రతి విద్యార్థి కూడా తప్పనిసరిగా నేర్చుకుంటాడని ఓ అబ్బాయి ఇంటికి వెళ్ళిన తర్వాత తాత నువ్వు నాయనమ్మని ఈత నేర్పమని అడుగుతాడని సారు రెండు మార్కులు ఇస్తాడట నాకు ఈత నేర్పండి అని చెప్పడం వల్ల వారికి అజ్ఞానం వస్తుందని ఈ విషయమై 20 సంవత్సరాల పోరాటమని తప్పనిసరిగా ఈ విషయమై ఇరు రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు ,ముఖ్యమంత్రులు ,పాఠ్యాంశాలు చేర్చే విధంగా ఉత్తర్వులు ఇస్తారని ముకుళిత హస్తములతో కోరుచున్నాని ప్రజాభవన్ లో మళ్ళీ విజ్ఞప్తి చేసిన కోలా రవీందర్ ముదిరాజ్.

## ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు స్థిర ఆదాయం అందేలా చర్యలు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 25 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన మామిడి తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కల పెరుగుదల,నీటి సరఫరా,తోటల నిర్వహణ,పని నాణ్యత తదితర అంశాలపై సమీక్ష జరిపారు.తోటల నిర్వహణను పటిష్టంగా కొనసాగించాలని, ప్రతి మొక్కపై ప్రత్యేక శ్రద్ధ చేపట్టి, రైతులకు దీర్ఘకాలిక ఆదాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు.ఉపాధి హామీ పథకం కేవలం ఉపాధినిచ్చే కార్యక్రమంగా కాకుండా, వ్యవసాయ ఆధారిత స్థిర ఆదాయ మార్గంగా మారాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న భూములను ఉపయోగించి పంటలతో పాటు ఉద్యాన పంటలు,తోటల అభివృద్ధి ద్వారా గ్రామీణ వనరులను వినియోగిం చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ, టెక్నికల్ అసిస్టెంట్, డి ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.




## కోరపల్లిలో కపిల్ విద్యా వారధికి ఎంపికైన గిరవేనా స్పందన

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి / రాజు యాదవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపెల్లిలో 24 25 వ సంవత్సరానికి 10వ తరగతి చదివి మండలంలో మొదటి ర్యాంక్ సాధించిన గిరవేన స్పందన ఇటీవల కపిల్ చిట్ ఫండ్ వారి ఆధ్వర్యంలో జరిగిన టాలెంట్ టెస్ట్ రాసి ఉన్నత మార్కులు పొంది "కపిల్ విద్యా వారధి"కి ఎంపిక అయ్యింది. దీనికి ఎన్నిక కావడం వలన కపిల్ చిట్ ఫండ్ వారు గిరవేన స్పందన ఎంతవరకు చదివితే అంతవరకు ఏ కోర్సు చదివితే ఆ కోర్సులకు సంబంధించిన ఫీజులను మొత్తం చెల్లిస్తుంది . ఈ సందర్భంగా స్పందనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిడిదొడ్డి సమ్మయ్య గారు మండల విద్యాధికారి మంతెన హేమలత గారు అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ బండారి రజిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ , తాళ్ళపెల్లి శ్రీనివాస్, గ్రామస్తులు గిరవేన శ్రీనివాస్, కల్లెపెల్లి జంపయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ హేమలత గారు మాట్లాడుతూ కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల శ్రద్ధ, విద్యార్థుల కృషి వల్ల పదవ తరగతిలో కోరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య గారు మాట్లాడుతూ విద్యార్థులు స్పందనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు బాగా చదవాలని అన్నారు. గిరవేన స్పందన మాట్లాడుతూ తన విజయానికి తన తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన బోధనే కారణమని అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నది



## షైన్ హై స్కూల్ లో అవగాహనా సదస్సు నిర్వహించిన పోలీస్ సిబ్బంది.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలని, ఇందులో విద్యార్థుల పాత్ర ఎంతయినా ఉందని బోనకల్ ఎస్సై పి. వెంకన్న పిలుపునిచ్చారు. అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని బోనకల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక షైన్ హై స్కూల్ లో అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబం సమాజం దేశం కూడా చాలా నష్టాన్ని పొందుతుందని చెప్పారు.కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ పిల్లలు అందరు నైతిక విలువలు కలిగి ఉండాలని ఎటువంటి ప్రలోభాలకు గురికాకూడదు అని చెప్పారు. ఈ కార్యక్రమం లో షైన్ హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ కాంపిటీషన్ లో పోస్టర్లను తయారు చేసి అందరిని అశ్చర్య పరిచారు. ఈ కార్యక్రమం లో బోనకల్ పొదిలి వెంకన్న పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా డైరెక్టర్ లాల్ మియా ప్రిన్సిపాల్ శ్వేత ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ డ్రెస్సులు ప్రధానోపాధ్యాయులు ఆర్ జనార్ధన్ అందించారు




గండీడ్ జూన్ 25 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం ఫిలాడెల్ఫియా తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో కందగట్ల వరప్రసాద్ పి ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గండీడ్ కు 100 జతల స్పోర్ట్స్ డ్రెస్సెస్ ప్రధానోపాధ్యాయులు ఆర్ జనార్దన్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహిస్తూ మా పాఠశాలకు అన్ని విధాలా సహాయం చేస్తున్న ప్రసాద్ గారికి ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో. పి టి ఏ ప్రతినిధి డైరీ కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాములు, విద్యా వారధి ఇన్చార్జ్ ఉపాధ్యాయుడు వి జనార్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER BHADRADRI KOTHGUDEM
PRESENT: SRI. M. VENKATESWARA CHARY., M.A.,

Rc.No. 2490/A8/Private Schools/2025. Date: 23/06/2025.

Sub:- School Education Bhadradri District Fee Concession to the children of working Journalist studying in Private Recognized Schools in Bhadradri Kothagudem District - Reg.

Ref:- Representation of President, Telangana State Union of working Journalists, TUWJ (TJF) Bhadradri Kothagudem, Lr. No. Nil., Dt. 13-06-2025.

@@@

The President / Gen. Secretary Telangana State Union of working Journalists, TUWJ (TJF) Bhadradri Kothagudem District President Sri. K. Srinivas have requested to inform the Private, Un Aided Schools Management of Bhadradri Kothagudem District to provide 50% fee concession to the children's studying in said schools during the academic year 2025-26. Hence the Management of Private Recognized Schools in Bhadradri Kothagudem District are informed to give fee concession to the maximum extent possible to the children of working Journalists studying in Bhadradri Kothagudem District for the academic year 2025-26.

The receipt of these proceedings should be acknowledged.

Encl:-As Stated.

District Educational Officer
Bhadradri Kothagudem.

To
All the Private recognized school management in the district through concerned Mandal Educational Officers.
Copy to the all the Mandal Educational Officers in the Bhadradri District.
Copy to the President, Telangana Recognized Schools Managements, Association, Bhadradri Kothagudem
Copy to the President, Telangana State Union of working Journalists, TUW) (TJF)

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పని చేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి మంగళవారం జీవో విడుదల చేశారు.తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే – టీజేఎఫ్) విజ్ఞప్తి మేరకు ఈ జీవోను విడుదల చేశారు.ఈ కాపీని అందుకున్న వారిలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్ ,ఎండి షఫీ, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు చంద్ర నరసింహా రావు ,సాక్షి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో కృష్ణ గోవిందు ,సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, రాజ్ కుమార్, మన తెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ క్రాంతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కల్లోజు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలి



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు మండలం, బేగరి కంచ గ్రామంలో అమెజాన్ కంపనీలో భూములు కోల్పోయిన కుటుంబాల నిరుద్యోగ, యువతీ, యువకులకు, అమెజాన్ కంపనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అమెజాన్ కంపనీ యాజమాన్యానికి మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టీ యు సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికూడ శివ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కంపెనీ ఎచ్ ఆర్ స్పందించి రెండు రోజుల్లో ఉద్యోగ నియామకాలు చెపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువతీ, యువకులు, తదితరులు పాల్గొన్నారు.





## స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులు గా సోమపొంగు శ్యాం సుందర్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు స్వేరో సంస్థ వ్యవస్థాపకులు డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాలు మేరకు జిల్లా అధ్యక్షులు ఎమ్ ఇదయ్య ఆధ్వర్యంలో మధిర లో నిర్వహించిన సమీక్షా సమావేశం లో నాగులవంచ (రైల్వే కాలనీ) గ్రామనికి చెందిన సోమపొంగు శ్యాంసుందర్ నీ మధిర నియోజకవర్గం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ జ్ఞాన యోధులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగుజాడల్లో నడుస్తూ స్వేరో సంఘాన్ని బలోపేతం చేస్తూ స్వేరో సంఘం నియమ నిబంధనలను పాటిస్తూ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలలో గ్రామాలలో మరింత ముందుకు స్వేరో సంఘాన్ని తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కష్టపడుతూ మరింత ముందుకు తీసుకెళ్తానని అనడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎం శివాజీ జనరల్ సెక్రెటరీ ఉపేందర్, స్వేరో నాయకులు ఎం హరీష్ డి సందీప్ జి సాకేత్ రోశయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 26 జూన్ 2025

# 149వ ద్విశతకవి సమ్మేళనంలో
# పోతుగంటి వీరాచారికి ఘన సన్మానం






ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 25)సూర్యాపేట: ఆంధ్ర ప్రదేశ్ లోని కాకినాడ జిల్లాలో ఐ.ఎస్.ఓ.గుర్తింపు పొందిన,అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక,సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళా రత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నిర్వహణ సారధ్యంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణం పై ప్లాస్టిక్ భూతం అనే అంశంపై నిర్వహించిన నగదు కవితల పోటీల్లో సుమారు 324 మంది పాల్గొన్నారు. అందులో 20 మందిని పురస్కారాలకు ఎంపిక చేశారు. ఈ పురస్కారాలనుశ్రీ శ్రీ కళావేదిక కాకినాడ జిల్లా కమిటీ పిఠాపురం రాజా"స్ వారి ప్రభుత్వ కళాశాల (అటాన్ మాస్) కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ఆడిటోరియంలో 149వ ద్విశతా కవి సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త.డా.పోతుగంటి



వీరాచారి తాను రాసిన కవిత "భావితరాలకు బాసటగా నిలుద్దాం " అనే శీర్షికతో రచించిన కవిత నగదు పురస్కారానికి ఎంపికైనది. వీరాచారి తెలుగు భాషా,సంస్కృతి- సాంప్రదాయాల అభివృద్ధికి సాహిత్య%శీ%, ద్వారా కృషి చేస్తున్నందుకు అభినందిస్తూ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళా రత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ఏపీ ఎన్ ఆర్ టి డైరెక్టర్ సిహెచ్ రాజశేఖర్ జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి చిట్టి లలిత, జిల్లా అధ్యక్షురాలు సుమశ్రీ చేతుల మీదుగా జ్ఞాపిక, నగదు బహుమతి తో పాటు పూలమాల, శాలవతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవులు రచయితలు సాహితీ అభిమానులు వీరాచారి నీ అభినందించారు. అనంతరం పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ ఈ సన్మానంతో మరింత బాధ్యత పెరిగిందని, రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని నన్ను సన్మానించిన శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళా రత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కమిటీ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి . జాతీయ రాష్ట్ర కమిటీ సభ్యులు, రెండు తెలుగు రాష్ట్రాలే కాక కర్ణాటక, ఒరిస్సా నుండి మొత్తం250 మంది కవులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు చేయడం సిగ్గుచేటు.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తాడ్వాయి మండలం ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని ఆంధ్రజ్యోతిలో వార్త రాసినందుకు కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక శ్రీకాంత్ పై దాడి చేయడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తున్నామని మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి ఆయన ఒక ప్రకటనలో ఆరోపించాడు. ఈ మేరకు తాడ్వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి సీతక్క అనుచరులు జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామని ఆయన అన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే విలేకరుల పై దాడి సిగ్గుచేటు అని అన్నారు. ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితిమీరిపోయాయని రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీ ని కోరారు.గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఎంతో స్వేచ్ఛ ఉండేదని తగిన గుర్తింపు కూడా ఇచ్చామని,జర్నలిస్టులను అన్ని రకాలుగా ఆదుకున్నామని ఆయన అన్నారు. ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, మహిళా అధ్యక్షురాలు సామ నాగమ్మ, మాజీ సర్పంచులు జాజ చంద్రం, మేడిశెట్టి నరసింహయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రారపు లాలయ్య, మాజీ ఎంపిటిసి దానక నర్సింగరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్రెబెల్లి శేషగిరి,ఇంద్రారెడ్డి, గండు బిక్షపతి,కొడారి నరేష్,సాయిరి లక్ష్మీ నరసయ్య, నుశెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు,

# ఏమర్జెన్సీ ని తలపించేలా మోడీ పాలన
# రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య




ప్రజా గొంతుక జూన్ 25 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధిములకలపల్లి:ఆనాడు కాంగ్రెస్ ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రఘటిత ఎమర్జెన్సీ దేశ చరిత్రలో చీకటి రోజని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఆనాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ తీసుకొచ్చి దేశంలో వందలాది మంది ప్రతిపక్ష నాయకులను రాత్రికి రాత్రి అరెస్టు చేసి జైల్లో కుక్కిందని పత్రికల నోరు నొక్కి పత్రికా స్వేచ్ఛ కు భంగం కలిగించిందని,వందలాది కార్మిక నాయకులను నిర్బధించి జైల్లో పెట్టిందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా పోరాటాలలో సిపిఎం ముందంజలో ఉన్నందున దానినే లక్ష్యంగా చేసుకుని నిరంకుశ తత్వం కొనసాగింపే దేశానికి విస్తరించి ఎమర్జెన్సీ రూపంలో ప్రజాస్వామ్యాన్ని హరించిందని అన్నారు.ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి సిద్ధమయ్యారని అన్నారు.1975 అత్యవసర పరిస్థితి నాటి ప్రతి భయానక ఘట్టం ఇప్పుడు పునరావృతం అవుతుందని అన్నారు.ఆనాడు కాంగ్రెస్ ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీని ఎలా వ్యవహరించిందో ఈనాటి బిజెపి ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తుందని అన్నారు.అప్పుడు ఎమర్జెన్సీ తో పోరాడి ఎమర్జెన్సీని వెనక్కి నెట్టినట్టే మనం మళ్లీ నిరంకుశ తత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని తెలిపారు.నేడు మోడీ ప్రభుత్వం లౌకికవాదం,సమైక్యవాదం,సామాజిక న్యాయం,ప్రజాస్వామ్యం,యొక్క పునాదులను నాశనం చేసే కుట్ర పన్నుతుందని అన్నారు.అప్ర ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న ఫాసిస్ట్ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటాలు ఉధృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగ ప్రాథమిక హక్కులను లౌకికవాద ప్రజాస్వామ్యాన్ని రక్షణకై ఉద్యమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,మాలోత్ రావుజ,వూకంటి రవికుమార్,నిమ్మల మధు,అమల,గోపగాని లక్ష్మీ నరసయ్య,బైరు ప్రసాద్,బుగ్గా వెంకట నరసమ్మ,హెమని,తదితరులు పాల్గొన్నారు.




# నివాసాల మీదగా 11 కెవి విద్యుత్ లైన్ వద్దు

మందా సైదులు సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి......

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం కంభంపాడు గ్రామానికి చెందిన ప్రజలు జనావాసాల మీదగా విద్యుత్ 11 కెవి లయన్ ఏర్పాటు చేయడానికి వ్యతిరేకిస్తూ దానిని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక విద్యుత్ శాఖ ఏడి కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏడి కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మందా సైదులు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విద్యుత్ లైను గ్రామం బయట నుండి ఏర్పాటు చేయాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు బాజినేని వెంకట నరసయ్య బడిత్య లాలు అంగడాల అమరయ్య షేక్ లాల్ సాహెబ్ నాగులు మీరా రవి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిర్లక్ష్య.వైఖరికి నిరసనగా బిజెపి ధర్నా

## బోళ్ల సుదర్శన్ బిజెపి మండల అధ్యక్షులు

వలిగొండ జూన్ 25 ప్రజా గొంతుక ప్రతినిధిభీమలింగం కాల్వ వలిగొండ సుంకి శాల.గ్రామాల మధ్యన రోడ్డుకు అడ్డంగా తవ్వకాలు జరిపి రైతులు పంటలు వేసుకునే సమయం వచ్చిన ఇంతవరకు కల్వర్టు పనులు పూర్తిచేయక మూసి నీటిని విడుదల చేయకుండా రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నదుకు నిరసనగా భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు..బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ మాట్లాడుతూ అధికారులు కల్వర్టు పనులు పూర్తి చేయక మూసి నీటిని విడుదల చేయకుండా జాప్యం చేయడం వలన రైతులకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వ్యవసాయం సీజన్ వచ్చినప్పటికీ నేటి వరకు నీటిని అందించకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు వెంటనే అధికారులు వారం రోజుల్లో రైతులకు నీరు వచ్చేలా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ కుమార్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిఎన్ రెడ్డి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి బంధారపు లింగస్వామి కొప్పుల యాదిరెడ్డి రాచకొండ కృష్ణ కొత్త రామచంద్రం జినకల మల్లయ్య జింకల వెంకటేష్ ఆముద గణేష్ ఆవుల బిక్షపతి కృష్ణ యాదవ్ పెద్ద ఎత్తున రైతులు రాస్తారోకో కార్యక్రమంలో పాల్గొన్నారు

# మంత్రి వెంకట్ రెడ్డిని కలిసిన చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అర్జుల సుధాకర్ రెడ్డి



తరిగొప్పుల మండలంప్రజా గొంతుక ప్రతినిధి చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అర్జుల సుధాకర్ రెడ్డి హైదరాబాదులోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డినీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. అనంతరం మంత్రితో మాట్లాడుతూ జనగామ జిల్లా లోని వడ్లకొండ, గానుగుపాడు మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు ఆపడంతో వాహనాదారులకు ఇబ్బంది కలుగుతుందని రాకపోకలకు వర్షాకాలంలో మరింత ఇబ్బందిగా మారుతుందని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది విషయాన్ని సానుకూలంగా విన్న వెంటనే స్పందించి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ ఎన్ బీ చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ ఫోన్ చేసి.. పెండింగ్ లో ఉన్న నిర్మాణాన్ని వీలైనంత తొందరగా పూర్తి చేసి రవాణా సౌకర్యాలు సాఫీగా జరిగే విధంగా సహకరించాలని కోరారు.అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అడగగానే సానుకూలంగా స్పందించి వెంటనే పనులు మొదలయ్యే విధంగా చర్యలు తీసుకున్న మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికిప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.

గురువారం 26 జూన్ 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో అమావాస్య ప్రత్యేక పూజలు.

### హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే,





శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 25: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దేవాలయంలో అమావాస్య పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన పూజారి అమ్మవారి ఉపాసకులు శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో, మహా మంత్రాసనం, హెూమం, అమ్మవారికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి, మాజీ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి,ఆలయ స్థలదాత పబ్బ రమేష్ గుప్తా, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ప్రముఖ సంఘ సేవకులు మండల తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,మండల మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ చాకరిమెట్ల దేవాలయ చైర్మన్ వంజరి కొండల్, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప్ప సర్పంచ్ రాజపేట పద్మా వెంకటేష్, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని కొండపాక కు చెందిన ప్రమోద్ రెడ్డి సంధ్యారాణి దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శ్రీ భగలాముఖి శక్తిపీఠ అమ్మవారి సేవకులు ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగింది.

# గురుకులాల్లో ఐఐటీ, జేఈఈ, నీట్ సబ్జెక్టు నిపుణుల నియామకం

## 27, 28వ తేదీల్లో రాత పరీక్ష, ఇంటర్వ్యూలు



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 25 జూన్ 2025 తెలంగాణ బ్యూరో:సాంఘిక సంక్షేమశాఖ గురుకుల విద్యాలయాల సీవోఈ కాలేజీల్లో ఐఐటీ, జేఈఈ, నీట్, సీఎంఏ, క్లాట్ లో తగిన శిక్షణ ఇచ్చేందుకు వృత్తి అర్హత, అనుభవం కలిగిన నిష్ణాతులైన బోధకులు తాత్కాలిక పద్ధతిలో పనిచేసేందుకు దరఖాస్తులు చేసుకోవచ్చని విద్యాలయాల సంస్థ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 27న గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ బోధకుల కోసం గౌలిదొడ్డి(హైదరాబాద్), 28న బాటనీ, జువాలజీ, సీఎంఏ, క్లాట్ కోసంనార్సింగి(హైదరాబాద్)లో రాత పరీక్ష, డెమో, ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపింది. ఐఐటీ, జేఈఈకి సంబంధించి.. గౌలిదొడ్డి గురుకులం(బాలురు), బాలికల గురుకులం, ఉప్పల్(బాలురు), కరీంనగర్(బాలికలు), నార్సింగి(బాలికలు), షేక్ పేట(బాలురు), మహీంద్రాహిల్స్(బా లికలు), ఫలక్ నుమా(బాలికలు) గురుకుల విద్యాలయాల్లో బోధించాల్సి ఉంటుంది. నీట్ కు సంబంధించి చిలుకూరు(బాలురు), సరూర్ నగర్(బా లికలు), సీఎంఏ-క్లాట్ ఇబ్రహీంపట్నం (బాలికలు),హైదరాబాద్(బాలురు) బోధించాల్సి ఉంటుంది.లి??గురుకుల కాలేజీల్లో సబ్జెక్టు వారీగా ఖాళీల వివరాలుమ్యాథ్స్ 20 పోస్టులు, ఫిజిక్స్ 21, కెమిస్ట్రీ 20, బాటనీ 10, జూవాలజీ 9, సీఎంఏ ఫౌండేషన్ (అన్ని పేపర్లకు) 4, క్లాట్ (లీగల్ రీజనింగ్1, లాజికల్ రీజనింగ్ 1, క్వాంటిటీ టెక్నిక్స్ 1)తగిన అర్హతలు కలిగిన అభ్యర్థులు పరీక్ష, డెమో ఇంటర్వ్యూలకు తమ అర్హతపత్రాలతో హాజరుకావొచ్చని అధికారులు తెలిపారు. ఎంపికైన వారికి, వారి అనుభవం ఆధారంగా గంటకు రూ.650 వరకు గౌరవ వేతనం ఇవ్వనున్నట్లు గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి స్పష్టం చేశారు. వివరాలకు హెల్ప్ లైన్ నం.04023391598లో సంప్రదించాలన్నారు.

# చేనేత పై డాక్యుమెంటేషన్ రెండో రోజు

## పర్యటించిన జైపూర్ అధ్యాపకులు,విద్యార్థులు




ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):రెండవ రోజు కొత్తవాడలో పర్యటించి నాడేలు చేసే ప్రక్రియను,కలంకారీ ప్రింటింగ్ విధానాన్ని డాక్యుమెంట్ చేసిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రాఫ్ట్ అండ్ డిజైన్ యునివర్సిటీ అధ్యాపకులు మరియు విద్యార్థులు.జైపూర్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రాఫ్ట్స్ అండ్ డిజన్ యూనివర్సిటీతో తెలంగాణ క్రాఫ్ట్ కౌన్సిల్ వారు అవగాహన ఒప్పందం చేసుకున్నారు.ఒప్పందం లో భాగంగా తెలంగాణ రాష్ట్రం లో ఉన్న అన్ని రకాల క్రాఫ్ట్స్ చేనేత మగ్గాలు దానికి సంబంధించిన పని విధానం తెలుసుకు ని రికార్డ్ చెయ్యడం జరిగింది.తెలంగాణలోని,లేస్ అల్లికలు,పంజా మగ్గం,లెదర్ ఉత్పత్తులు,బ్రాస్ పై చెక్కడాలు,కర్రపై చెక్కడాలు,స్టోన్ పై చెక్కడాలు ఇలా చేతి తో తయారు చేసే హస్త కలలను రికార్డు చేసి భావి తరాలకు అందించాలనే సదుద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి పూనుకుంది.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి,స్థానికి మంత్రి కొండా సురేఖ కి కృతజ్ఞతలు తెలియ జేసిన టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత,రెండు రోజులు గా జైపూర్ యూనివర్సిటీ విద్యార్థులకు దగ్గర ఉండి అన్ని రకాల చేనేత మగ్గం కార్పెట్స్ తయారీ విధానం చూపించి నందులకు వారు వెంకటేశ్వర్లు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి రాజశేఖర్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాసాని కరుణాకర్,బొల్లు సతీష్,పెండెం రమేష్,ఆడెపు రవి డీఆర్డీఏ అధికారి అశోక్ పాల్గొన్నారు.



# అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం

### వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 25)సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయం వద్ద బుధవారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదల, బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. గత మూడు నెలలుగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం, మజ్జిగ, అల్పాహారం పంపిణీ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్సెక్రటరీ యమా సంతోష్,ఐఈసీ శింగిరికొండ రవీందర్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, గుడుగంట్ల విద్యాసాగర్, డిస్ట్రిక్ ఆఫీసర్ జూలకంటి నాగరాజు, ట్రెజరర్ మైలవరపు సతీష్, శ్రీరంగం రాము,దాతలు కందగట్ల రామకృష్ణ, చందా వెంకన్న, భవాని, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42%రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే



ప్రజాగొంతుక /హైదరాబాద్ /జూన్ /25స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాలలో వెనుకబడిన కులాల వారికి 42% రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థలకు వచ్చే 3 నెలల లోగా ఎన్నికలు జరిపించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఎంపీ రవిచంద్ర స్వాగతించారు.కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకిచ్చిన హామీ మేరకు ఈ ఎన్నికల నుంచే 42%రిజర్వేషన్స్ అమలులోకి తేవాలని, ఇందుకోసం తమ పార్టీ పోరాటాన్ని సాగిస్తుందన్నారు.కులగణన సందర్భంగా పాలకులు ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పిదాలను బీఆర్ఎస్ సభలు,సమావేశాలలో ఎత్తిచూపి ఎండగట్టడాన్ని తన ప్రకటనలో ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు..తేన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి పోరాడడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగివచ్చి 42% రిజర్వేషన్స్ కోసం అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు.కేవలం తీర్మానాలతోనే సరిపెట్టకుండా, వాటిని అమలు చేయించాల్సిన అసలు సమయమిప్పుడు ఆసన్నమైనదని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పంచాయతీరాజ్, మునిసిపల్ ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాలలో కూడా 42% రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.ఇందుకోసం కాంగ్రెస్ పాలకులు, ఆ పార్టీ జాతీయ నాయకత్వం కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలని,అఖిల పక్షాన్ని ప్రధాని నరేంద్రమోడీ వద్దకు తీసుకుపోవాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.42శాతం రిజర్వేషన్స్ అమలునకు బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని,పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు బీసీల పక్షాన సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నిర్మాణాలను

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

వంగూరు ఆనందరావు మాదిగ ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జ్ వరంగల్ జిల్లాలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల పరిధిలోని మాదేగపల్లెలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నూతన గ్రామ కమిటీల నిర్మాణాన్ని వేగవంతం చేయాల్సిందిగా కోరుతూ ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జ్ ఒంగూరనంద రావు మాదిగ పిలుపునివ్వడం జరిగింది జిల్లా కేంద్రంలో నేడు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన జరిగిన వరంగల్ జిల్లా ఎంఆర్పిఎస్ ఎమ్మెస్ పి వరంగల్ జిల్లా మండల కమిటీల సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వేగవంతంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గ్రామ కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన వాడవాడనా ప్రతి బస్తీలో మాదిగ దండోరా జండా దిమ్మల ను నిర్మించి దండోరా జండాలను సగర్వంగా ఎగురవేయాలని పిలుపునిచ్చినారు ఈ జిల్లా సమీక్ష సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర జిల్లా మండల నాయకులు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కల్లపల్లి ప్రణయ దీపు మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ మల్లన్న మాదిగ గోలి సుధాకర్ మాదిగ ఎమ్మెస్ షాప్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ చిన్నపల్లి రవి మాదిగ కల్లేపల్లి రమేష్ మాదిగ బోయిని నారాయణ జాంబవ్ మాదాసి బాబు గుండేటి వీరేష్ నిరంజన్ దామెర కిషోర్ మాదిగ ఎర్ర సంతోష్ మాదిగ బర్ల యాకయ్య మాదిగ కోడూరి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు



# వంద రోజుల ప్రణాళిక ఏమైంది?

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ వద్ద ఎస్ఎన్డిపి ( ఎస్ ఎన్ డి పి%ూ%) నాలా పనులను పర్యవేక్షించిన మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:-మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో మొదటి దశ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని,రెండో దశకు సంబంధించిన నిధులు కూడా మంజూరు అయ్యాయని గుర్తు చేశారు.అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ఆగిపోయాయని పేర్కొన్నారు.ప్రస్తుతం తిరిగి ప్రారంభించిన ఈ పనులు వచ్చే ఆరు నెలల్లో పూర్తవుతాయని అంచనా వేశారు.వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముంపుకు గురి కాకుండా తాత్కాలికంగా కాంప్లెక్స్ నుంచి అంబేద్కర్ నగర్ నాలాకు కలిపే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు సంబంధిత అసోసియేషన్లతో చర్చించి సమ్మతించుకున్నట్లు తెలిపారు.కానీ ప్రధానంగా నాలాలోని చెత్త,మట్టిని తొలగించకుండా వదిలేయడం వల్ల ముంపు పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసారు.100 రోజుల ప్రణాళిక అంటూ ప్రజలను మభ్యపెట్టే బదులు,ప్రజా సమస్యలపై గైడ్లెన్స్ ఏమి ఉన్నాయి? అమలు దిశగా మీరు ఏ విధివిధానాలను చేపడుతున్నారు?"అంటూ తీవ్రంగా ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో లోకసాని కొండల్ రెడ్డి,ధర్పల్లి అశోక్,ఇంటూరి అంకిరెడ్డి,సుశీల రెడ్డి,గౌని శ్రీనివాస్ గౌడ్,రాజేష్, మహేందర్,రాజు యాదవ్,సునీల్ యాదవ్,అరుణ్ కుమార్,ఉత్తిపల్లి శ్రీనివాస్,హుడా కాంప్లెక్స్ సభ్యులు మల్లారెడ్డి,అనూప్ రాజా,సుధామా,సలీం, కిరణ్ కుమార్,సాయి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం 26 జూన్ 2025

## విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ..

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బొమ్మకూరులో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యా యురాలు కె.కృష్ణవేణి 1, 2 తరగతులకు చెందిన14 మంది విద్యార్థిని విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ మరియు గణిత నోట్ బుక్ లను సమకూర్చారు. వాటిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు, ఉపాధ్యాయులు రాజా కిరణ్ పంచాయతీ కార్యదర్శి సుజాత చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగమణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మధిర రూరల్ సీఐ మధు.... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండల పరిధిలో గల దెందుకూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాలు వాడటం వల్ల జరిగే నష్టాల పై విద్యార్థులకు మధిర రూరల్ సీఐ మధు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడటం అలవాటు చేసుకున్న వారు అనేక రకాలుగా ఇబ్బందులు పడతారని ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తయన్నారు వీటిని సేవించిన వారి మానసిక పరిస్థితి భిన్నంగా ఉంటుందన్నారు. విద్యార్థులు అలాంటి వారితో కలిసి ఉండటం మంచిది కాదన్నారు తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లక్ష్మీ భార్గవి సిబ్బంది మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గాలి రవికుమార్

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు

మండల కేంద్రానికి చెందిన రేపాక వెంకమ్మ ఇటీవల మరణించడం జరిగింది.బుధవారం గుర్రంపోడ్ మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్ వారి నివాసానికి చేరుకొని వెంకమ్మ చిత్రపటానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులు వారి కుమారులు రేపాక సైదులు, రేపాక నాగయ్య, రేపాక లింగయ్య లను పరామర్శించి మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు రావులపాటి భాస్కర్, స్థానిక ఉప సర్పంచ్ పగిల్ల లాలయ్య, చేపూర్ మాజీ సర్పంచ్ కట్టేబోయిన విజయ్ ,రావుల సైదులు గౌడ్, మేడి వెంకన్న, రేపాక సైదులు,రేపాక చెన్నకేశవులు,కొమ్ము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండ సీఎం రిలీఫ్ ఫండ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న 18 వార్డులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ చేతులు మీదగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 38000 రూపాయలు కూసుకుంట్ల మల్లారెడ్డి కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ 18 వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ మరియు గుర్రం వెంకటేశం,కాసోజు లింగా చారి,తడక అమర్,వల్లందాస్ యోగేష్, ఓర్సు రాజు పాల్గొనడం జరిగింది

## సివిల్స్ శిక్షణకుదరఖాస్తులఆహ్వానం

జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిని నీలిమప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది జూన్ 25)

సివిల్ సర్వీసెస్-2026 పరీక్షకు హాజ రయ్యే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు హైదరాబాద్ రాజేంద్రనగర్లోని ఎస్టీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నామని మెదక్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ తెలిపారు . ఈ నెల 14 నుంచి జూలై 4 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని శుక్ర వారం ఒక ప్రకటనలో వెల్లడించారు. దరఖాస్తుదారుల వార్షిక ఆదాయ పరిమితి రూ. 3లక్షలలోపు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు %ర్బుఎఎఅతీఎశ్రీవ. ఎస్తస్త.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్దేశించారు. రాత పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసి రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నామని వివరించారు. స్టడీ మెటీ రియల్ సైతం సమకూర్చుతామని తెలియజేశారు.మరిన్ని వివరాలకు 6281766534 ఫోన్ నంబర్లో సంప్రదించాలని సూచించారు.

## ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది.ఈ జాబ్ మేళాలో 45 మంది అభ్యర్థులకు గాను పదిమంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని హెచ్ఆర్ మేనేజర్ ఎస్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి మాట్లాడుతూ ఒకేషనల్ కోర్సు ద్వారా త్వరగా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. మరియు నిరుద్యోగ యువత ఇలాంటి మెగా జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ మేనేజర్ ఎస్ శ్రీనివాస్ ప్లాంట్ మేనేజర్ దేశ గోని శ్రీకాంత్ గౌడ్ హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ దస్రు కళాశాల ప్రిన్సిపల్ చిలువేరు శ్రీనివాస్ అశోక్ నిరంజన్ అఖిల్ లింగస్వామి రాజేష్ జ్యోతి భాగ్యమ్మ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకుమీర్పేట్ మున్సిపల్ మొక్కలు నాటే కార్యక్రమం

ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ లిఅధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బూతు అధ్యక్షులు మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది 156 157 బూతులఅధ్యక్షులు సత్యనారాయణ రావు సునంద శక్తి కేంద్ర ఇన్చార్జ్ స్థానిక మాజీ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము న్యూ గాయత్రి నగర్ లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి,స్థానిక మీర్పేట 2 మున్సిపల్ అధ్యక్షులు తులసి ముఖేష్ సుల ప్రభాకర్ సోమేశ్వర్ గాజుల మధు సత్తయ్య సుధాకర్ కాశీరాం శ్రీనివాస్ మహాజన్ వేణుగోపాల్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి హైందవి అనిల్ ఈ కార్యక్రమం ఎమినేట్ స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కక్కిరేణి శ్రీనివాస్ ను పరామర్శించిన ఇమ్మడి సోమనరసయ్య

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 25)సూర్యాపేట:



సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధానకార్యదర్శి ఇమ్మడి సోమనరసయ్య బుధవారం మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ ను పరామర్శించారు. మంగళ వారం వారి తండ్రి కక్కిరేణి వెంకటేశ్వర్లు మరణించడం తో ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.వీరి వెంట ఆర్యవైశ్య సంఘం నాయకులు మీలా వంశీ ,దేవర శెట్టి సత్యనారాయణ, వంగవీటి రమేష్,వాస చంద్ర శేఖర్ , కక్కిరేణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## మహేశ్వరం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయం దండగ కాదు.. పండుగ

వ్యవసాయం రైతాంగానికి 1,05,266 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజులపల్లి నరసింహ గణపురం రాజు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కలుగుదీరిన ఏడాది ఉన్నారా కాలంలోనే అన్నదాతల ఆత్మ గౌరవాన్ని రైతుల చెమట చుక్కలకి ప్రజా ప్రభుత్వం అందించిన భరోసాగా అభివర్తొమ్మిది రోజులలోనే 9 వేల కోట్ల రూపాయలను సుమారు 70 లక్షల పదకొండు వేల 984 మంది రైతుల ఖాతాల్లో జమ చేసినందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి పట్ల ఆశిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి మహేశ్వరం మండల కేంద్రంలో పాలాభిషేకం చేసిన అనంతరం రైతులకు మిఠాయిలు పంచుతూ రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ, మరియు పెద్దపులి నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు, ఈ యొక్క కార్యక్రమంలో రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి డాక్టర్ జైపాల్ రెడ్డి ..

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు.. రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు.. గర్భిణీలకు అవగాహన కల్పించి సాధారణ కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సతీష్ , హెచ్ ఇ ఓ సాగర్ రావు, సూపర్వైజర్ శ్రీనివాస్ ఆశాలు పాల్గొన్నారు

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ప్రజాగొంతుక/పాపన్నపేట, జూన్ 25.

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ఆయన బుధవారం పాపన్నపేట ఉన్నత పాఠశాల లో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలని , విద్యార్థి దశలోనే చైతన్య వంతులై ఉండాలని సూచించారు. సెల్ ఫోన్ వినియోగాన్ని అవసరం మేరకే ఉపయోగించాలని , సైబర్ మోసాలను గుర్తించి అందరూ జాగ్రత్త పడాలని అన్నారు. అనంతరం పాఠశాల లో డ్రగ్స్ పై విద్యార్థులకు నిర్వహించిన చిత్ర లేఖనం లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ,ఉపాధ్యాయులు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలం లోని అయోధ్య గ్రామ ఉప కేంద్రాన్ని పరిశీలించారు...కొందరు మత్తు పదార్థాలతో అనారోగ్య సమస్యలతో పాటు నేరాలకు పాల్పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.. గ్రామంలో వైద్య సిబ్బంది మత్తు పదార్థాల నివారణ పై అవగాహన కల్పించాలని సూచించారు.. అనంతరం క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్ సుప్రియ, రాహుల్, ఝాన్సీ ఏఎన్ఎం లత, సంగీత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారుయువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలం అయోధ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు...కొందరు మత్తు పదార్థాలతో అనారోగ్య సమస్యలతో పాటు నేరాలకు పాల్పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.. గ్రామంలో వైద్య సిబ్బంది మత్తు పదార్థాల నివారణ పై అవగాహన కల్పించాలని సూచించారు.. అనంతరం క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్ సుప్రియ, రాహుల్, ఝాన్సీ ఏఎన్ఎం లత, సంగీత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# మధిర మున్సిపాలిటీ లో ఏ సందు చూసిన ఏ బజారు చూసినఅస్తవ్యస్తం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మున్సిపాలిటీలో సెంటర్ డ్రైనేజీ ఏమో కానీ రోడ్లన్నీ కనుమరుగవుతున్న వైనం ఏ సందులో చూసినా ఏ గొం దు లో చూసినా సెంటర్ డ్రైనేజ్ అంటున్నారు.సెంటర్ డ్రైనేజీ ఏమో గాని కనీసం గా నడవడానికి కూడా దారి వదలడం లేదు పైపులు వేస్తున్నారు కానీ పూడ్చటం లేదు పూడ్చిన వాటిని కూడా సరిగ్గా పూడ్చక పోయేసరికల్లా కనీసం నడవడానికి దారి లేదు ఒక కారు పోవడానికి దారి లేదు ,ఒక బండి పోవడానికి దారి లేదు సెంటర్ డ్రైనేజీ తవ్వేటప్పుడు కనీసం గా ఒక పక్కకు మట్టి వేసి ఒక పక్కకి నడవడానికి అవకాశం కల్పించాలని కోరుతున్న ప్రజలు కనీసం గా విశ్వవిద్యాలయాలు గవర్నమెంట్ ఆఫీసులు, వాటికి వెళ్లడానికి కూడా నడవలేని పరిస్థితి ఏర్పడుతుందన్న ప్రజలు ఏదైనా ఒక లైన్ తీసుకుంటే బాగుంటుందంటున్న ఆయా అవార్డుల ప్రజలు వార్డుల వారీగా మొదలుపెడితే బాగుంటుందంటున్న మధిర ప్రజలు ఈరోజు ఇక్కడ తవ్వుతున్నారు వేరే రూట్ నుంచి పోదామంటే అక్కడ తవ్వుతున్నారు. అసలు కనీసం ఇంటి నుంచి బయటకు వస్తే మరలా ఇంటిలోనికి పోయే పరిస్థితి లేదు అంటున్న ప్రజలు దీనిపై సంబంధిత అధికారులు కలుగజేసుకొని తగు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా కలుగజేయాలని కోరుతున్న ప్రజలు మధిర ప్రజలకి ఎవరికైనా అనారోగ్యం వచ్చి ఎమర్జెన్సీగా హాస్పటల్ కి వెళ్లాలన్న, 108 కు ఫోన్ చేసి అంబులెన్స్లు పిలిచిన దారిలేని పరిస్థితి భయంతో బిక్కుబిక్కుమంటున్న వృద్ధులు సంబంధిత కాంట్రాక్టర్కు రూట్ మ్యాప్ ఇచ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా సెంటర్ డ్రైనేజీ నిర్మాణం చేయాలని మధిర ప్రజలు కోరుతున్నారు.

# గుడిసెలలో నివసించే అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.

జిల్లా వ్యాప్తంగా సుమారుగా 9,000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 25)





ఇందిరమ్మ గృహ నిర్మాణాల ప్రక్రియ వేగం పెంచి సాధ్యమైనంత తొందరలో పూర్తి చేసుకోవాలని ఆ దిశగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.బుధవారం నిజాంపేట మండల నందిగామ గ్రామంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి మండలంలో ఇందిరమ్మ గృహ నిర్మాణాల తీరు, అంగన్వాడి సెంటర్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి సొంతింటి కల నెరవేర్చాలని ఇందిరమ్మండ్ల పథకం ప్రవేశపెట్టిందని ప్రోసిడింగ్ పొందిన లబ్ధిదారులు వేగంగా ఇండ్లు కట్టుకోవాలన్నారు దశలవారీగా బిల్లులు ఎకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 9,000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 2500 ఇండ్లు గ్రౌండింగ్ చేయడం జరిగిందని, మిగిలిన లబ్ధిదారులు త్వరగా ముందుకు వచ్చి ఇండ్లు నిర్మాణ ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై దృష్టి సారించిందని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో బేస్మెంట్ పూర్తి చేసిన వారికి ఒక లక్ష రూపాయలు వెంటనే లబ్ధిదారులు ఎకౌంట్లో జమ అవ్వడం జరుగుతుందన్నారు. మొదటి విడతలో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీలో గుడిసెలలో నివాస ఉంటున్న అత్యంత నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ పథకం వర్తింపజేశామన్నారు, రెండో ప్రాధాన్యతగా పెంకుటింట్లో నివాసం ఉంటున్న వారిని పరిగణలోకి తీసుకున్నామన్నారు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు లబ్ధి దారుల ఖాతాలో జమ చేస్తుందన్నారు.అనంతరం అంగన్వాడి సెంటర్ పరిశీలించి పిల్లల ఎదుగుదల, పోషకాహారం, అలాగే కేంద్రాల నిర్వహణను పరిశీలించారు.రికార్డులను పరిశీలించి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారంపై వాకబు చేశారు.చిన్నపిల్లలకు, బాలింతలకు మెనూలో కోడిగుడ్డు అందిస్తున్నారా లేదా అనే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వెంకటమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన నోముల భగత్..

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడ్..

మండల కేంద్రం గ్రామ పంచాయతీ వర్కర్ రేపాక వెంకటమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కటుంబ సభ్యులను నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పరామర్శించారు అనంతరం మండలం లోని పాల్వయి గ్రామంలోని ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను పరిశీలించారు కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలన్నారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు,మాజీ వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ, బొజ్జయ్య,మండల సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి,కామల రాములు, బైరీ బలరా%శీ%, నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ సల్వాది నగేష్,షేక్ సిరాజు, మర్ల రమేష్, వనమల మహేందర్, దోటి గణేష్, కుందరపు యాదగిరి, కుమార్,చింత రెడ్డి రవీందర్ రెడ్డి, టోనీ,బొమ్మ ఆంజనేయులు,పోలె పల్లి యాదయ్య,దోటి భూషాలు,దోటి రవి, మేడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ప్రతిపాదన చేసిన కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 25,





రామచంద్రపురం డివిజన్ లో ఉన్న మయూరి నగర్ మరియు కాకతీయ నగర్ కాలనీ మధ్య భాగంలో ఉన్న రోడ్ లో గతంలో ఎప్పుడో వేసిన ఓపెన్ డ్రైన్ పైప్ లైన్ వల్ల నీరు ఎక్కడికి పోక రోడ్ ల మీదకు చేరి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ అధికారులు ఈఈ సురేష్,ఏఈ దివ్య తో కలిసి సమస్య ఉన్న ప్రదేశంలో పర్యటించి,డ్రైనేజీ,డ్రైన్ కలవడంతో నీరు ఎక్కడికి పోక ఇబ్బంది అవుతుంది అని,వివిప్ప్ ప్లాజా నుంచి శ్రీ సాయి నగర్ థీమ్ పార్క్ వరకు సుమారు ఒక కోటీ తో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ కొరకు నూతన ప్రతిపాదన పూర్తి చెయ్యాలి అని అధికారులకు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆదేశించడం జరిగింది.అలాగే మయూరి నగర్ మండల్ ఆఫీస్ కార్యాలయం రోడ్లో కూడా వర్షపు నీరు ఆగుతున్నాయి అని అక్కడ కూడా స్ట్రోమ్ వాటర్ డ్రైన్ కూడా ప్రతిపాదన చెయ్యమని చెప్పడం జరిగింది.వారితో కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రామ్ రెడ్డి,చక్రవర్తి,మాణిక్య రెడ్డి,వీర్శెట్టి,గోవర్ధన్ రెడ్డి,రాజు,బ్రహ్మరాజు,కాలనీ వాసులు.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడుమృతి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన బోనకల్ మండలం లోని ఆళ్లపాడు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మంద రాములు(42) తండ్రి వెంకటేశ్వర్లు రోజు మాదిరిగానే కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని గమనించిన స్థానికులు చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు వారు తెలిపారు మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఒక కుమారుడు ఉన్నారు.రాములు తాటి ముంజలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నాడు,కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు.




# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మారకద్రవ్యాల నిర్మూలనఅవగాహన

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

మాధక దవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాయికల్ విద్యార్థులు నినాదాలు, పోస్టర్లు తయారు చేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాయికల్ ఎస్సై సిహెచ్ సుధీర్ రావు , పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు పాల్గొని విద్యార్థులను అభినందించి విద్యార్థులు తయారుచేసిన పలు రకాలైన స్లొగన్స్ మరియు చిత్రాలను ఎస్సై ప్రదర్శన నిమిత్తం తీసుకెళ్లడం జరిగింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 26 జూన్ 2025

# రైతుల్ని నిండా ముంచి నమ్మిచ్చి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాల రేవంత్ రెడ్డి..?

మహేశ్వరం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది ...... ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం. రైతుల్ని నిండా ముంచి నమ్మిచ్చి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎం సాధించారని రైతు సంబరాలు చేసుకుంటున్నారు, రైతును రాజును చేయాలన్న ఉద్దేశ్యంతో పంటకు పెట్టు బడి సాయంగా కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారు. కేసీఆర్ గత 9 ఏండ్లలో రైతు బంధు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో 11 విడతల్లో సుమారు 75,000 కోట్లు జమ చేసాడు.. కానీ ఏనాడు మీలాగ ఇంత హంగామా చేయలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొదటి సారి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఎకరానికి 7500 కాకుండా 5000 ఇచ్చి, రెండో విడత పూర్తిగా ఎగ్గొట్టి,మూడో పంటకు 4 ఎకరాల పైన ఉన్న రైతులందరికీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా ? సగం మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా ? అన్ని రకాల వడ్లకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్నాలకు అని మాటమార్చి బోనస్ ఎగ్గొట్టినందుకా? వరంగల్ రైతు డిక్లరేషన్ ఆటకెక్కించినందుకా ? రైతు భీమా ప్రీమియం కట్టనందుకా ? కౌలు రైతులకు ఇస్తానన్న రైతు భరోసా ఇంకా అమలు చేయనందుకా ? రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయకుండా రైతు నడ్డి విరుస్తున్నందుకా ? నాడు కేసీఆర్ పరిపాలనలో వ్యవసాయం పండగ అయితే... రేవంత్ రెడ్డి పరిపాలనలో వ్యవసాయం దండగ అయినందుకా ? నీ సంవత్సరన్నర పరిపాలనలో 500 పైన రైతులు ఆత్మహత్య చేసుకున్నందుకా ? నీ పరిపాలనలో పండించిన ధాన్యం సకాలంలో అమ్ముకోలేక కల్లాల పై పిట్టల్లాగా రైతులు రాలిపోయినందుకా ? ఎందుకు చేసుకోవాలి సంబరాలు రేవంత్ రెడ్డి ? కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని రైతు భరోసా వేసి సంబరాలు చేస్తున్నావు. రైతు సంబరాల్లో పాల్గొనాలని పిలిచిన రైతులెవ్వరు పాల్గొనటం లేదు ఇది ఎన్నికల స్టంట్ గానే రైతులు చూస్తున్నారు ఇప్పటికైనా సంబరాల పేరిట ఎన్నికల డ్రామాలు ఆపి రైతుల కిచ్చిన హామీలు నెరవేర్చు ఎగ్గొట్టిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలి. అందరూ రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేయాలి.అన్ని రకాల వడ్లకు పాత సీజన్ లతో సహా రూ. 500 బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి అని రైతుల పక్షాన %దీ=రా% పార్టీ డిమాండ్ చేస్తోంది.



# చదువుతోనే సమాజంలోఉన్నత స్థానం

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య.పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ.

చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. చింతకాని మండలం వందనం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, వంటగది, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ విద్యా బోధన ప్రక్రియను పరిశీలించారు. పాఠశాలలో మొదటి తరగతి ఐదవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులతో కలెక్టర్ ఇంగ్లీష్ లో మాట్లాడారు. పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కొత్త వర్క్ బుక్స్ లను కలెక్టర్ పంపిణీ చేశారు. నాణ్యమైన విద్యా బోధనతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు.విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ అందిస్తున్నామని తెలిపారు. విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని, తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపుతుంటారని, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు.కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తులో గొప్ప ఉద్యోగాలు సాధించుకోవచ్చు అని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం అన్నం, కూరలు, కోడిగుడ్డు నాణ్యతను పరిశీలించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# దుర్గామాతను దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య

ప్రజాగొంతుక /పాపన్నపేట జూన్ 25

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల దుర్గ భవాని మాత ను దర్శించుకున్న తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బుధవారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, ఆయన వెంట కమిషన్ మెంబర్లు నీలిమ దేవి రాంబాబు నాయక్ శంకర్ లక్ష్మీనారాయణ ప్రవీణ్ ఉన్నారు,వారికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు, అనంతరం వన దుర్గ మాత ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు, అనంతరం ఆలయ ఈవో చంద్రశేఖర్ వారిని ఆలయ మర్యాదలతో ఘనంగా సన్మానించడం జరిగింది, పాపన్నపేట తహసిల్దార్ సతీష్ కుమార్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియామక పత్రం అందుకున్న నల్లపు దుర్గాప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా హైదరాబాద్ లో టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న సందర్భంగా.వారిని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్,రాహుల్ గాంధీ సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ సిద్ది గణేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్ నాయుడు, సుందరి సురేష్ సందీప్ రెడ్డి,రాకేష్,చిరంజీవి తదితరులు. పాల్గొన్నారు.

# కోరుట్ల నర్సరీని పరిశీలించిన మున్సిపల్ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణంలో ఈ రోజు రెవెన్యూ , ఏసిఎల్బి %డ% మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్ లత పట్టణంలోని అయ్యప్ప గుట్ట లో ఉన్నటువంటి నర్సరీని పరిశీలించారు. అదనపు కలెక్టర్ నర్సరీని పరిశీలించి మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలం దృశ్య పూల మొక్కలను నాటాలని, రోడ్డుకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, డి.ఈ.ఈ సురేష్, ఏఈ అరుణ్ కుమార్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ,అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,హేమంత్ పాల్గొన్నారు.

# గిరిజన నాయకుల ఆధ్వర్యంలో..ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో.. రైతులకు న్యాయం జరుగుతుంది గిరిజన నాయకులు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన రైతు భరోసా పథకం లో భాగంగా రైతుల అకౌంట్లో రైతు భరోసా డబ్బులు జమ చేయడం సందర్భంగా మహేశ్వరం మండల గిరిజన నాయకుల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నేనావత్ రాజు నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండు నాయక్ ఝాన్సీరామ్ నాయక్ దసరు నాయక్ హర్యానాయక్ సురేష్ నాయక్ శ్రీను నాయక్ నాగేందర్ సురేష్ రవి నాయక్ లాలూ నాయక్ మున్యా నాయక్ శశికాంత్ పలువురు గిరిజ నాయకులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ నుండి శ్రీశైలం వరకు విజయవంతంగా విశ్వకర్మ యువయాత్ర

యాత్రలో పాల్గొన్న పటాన్చెరువు నియోజకవర్గ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కంజల కృష్ణమూర్తి చారి, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రాపురం జూన్ 25,



విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ యువయాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ ,శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి శ్రీశైలం ఆలయం వరకు జరిగిన ర్యాలీ విజయవంతంగా జరిగింది,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి , తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి , హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఏసిపి కే ఎమ్ కిరణ్ కుమార్ ,అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాధం , శంకరాచారి , కార్పొరేటర్ రవి చారి , గణేష్ చారి ,సొంకోజు కృష్ణ చారి , ముతోజు మధుచారి ఇతర విశ్వకర్మ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ విశ్వకర్మ యువ యాత్ర బైక్ ర్యాలీ విజయవంతంగా జరిగిందని, హైదరాబాద్ నుండి శ్రీశైలం వరకు ఉన్న ప్రముఖ విశ్వకర్మ ఆలయాలను దర్శించుకుంటూ మరియు విశ్వకర్మ బంధువులను కలుస్తూ ర్యాలీ సాగిందని, విశ్వకర్మ ల సమస్యలను పరిష్కరించాలని, వారికి రాజకీయ ప్రాతినిధ్యం అవకాశాలు కల్పించాలి అని అన్నారు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ యువజన విభాగం అధ్యక్షులు కూరెళ్ళ శివరాం, ప్రధాన కార్యదర్శి సొల్లేటి ప్రభాకర్ చారి మరియు కార్య నిర్వహణ సభ్యులు వడ్ల కమలాకర్ చారి, ఆమంచ శివ ఆచారి, మునిగంటి త్రినాథ్ చారి, వంగోజు తేజా ఆచార్య, పోలోజు కార్తిక్ చారి, ఎంకోజు నరేష్ చారి, మారోజు నవీన్ చారి, ఆసం సాయికుమార్, లోకేష్ చారి లకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, నవీన్ చారి, హరి చారి, నరేష్ చారి, కార్తీక్ చారి, ప్రభాకర్ చారి, తేజ చారి, సదానందం చారి, మోనా చారి, లింగా చారి మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో విశ్వకర్మ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జాతీయ హాకీ జట్టుకు ఎంపికైన మేఘన, శివ సంతోషిని

–హుజూరాబాద్ హాకీ అసోసియేషన్ హర్షం
ప్రజా గొంతుక న్యూస్ / హుజురాబాద్ ప్రతినిధి / రాజు యాదవ్




జూలై 3 నుండి 14వ తేదీ వరకు ఝార?ండ్ రాష్ట్రం రాంచీలో జరగనున్న 15వ హాకీ ఇండియా సబ్ జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్‌షిప్ %–% 2025 టోర్నమెంట్ కోసం హుజూరాబాద్‌కు చెందిన తాళ్లపల్లి మేఘన, జంపాల శివ సంతోషిని జాతీయ సబ్ జూనియర్ ఉమెన్స్ హాకీ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, కార్యదర్శి బోడిగే తిరుపతి, జిల్లా హాకీ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ సెక్రటరీ తారీక్ హైమద్ వీరిద్దరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపిక కావడం హుజూరాబాద్ క్రీడా రంగానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. మేఘన, శివ సంతోషినిల ప్రతిభను హాకీ అసోసియేషన్ సభ్యులు ప్రశంసించడమే కాక, భవిష్యత్‌లో వారు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# దేశ రాజకీయ చరిత్రఎమర్జెన్సీ ఒకచీకటిఅధ్యాయం

నాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజ ఉద్యమం చేస్తే నాటి నాయకులను అక్రమంగా జైల్లో పెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.
ఎంపి రఘునందన్ రావు కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం విజయచంద్ర పంక్షన్ హాల్లో నాడు 1975 జూన్ 25 న ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ నేటికి 50 ఏళ్లు అయ్యిందని ఎంపి రఘునందన్ రావు అన్నారు. దేశ రాజకీయ అస్తిత్వాన్ని దెబ్బతీసిన సంఘటనను ప్రజలకు తెలియజేయడానికి సంవిదాన్ హత్య దివాస్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి విచ్చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ...భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో అత్యంత వివాస్పదమైన ఘట్టాలలో ఎమర్జెన్సీ ఒకటని అన్నారు. ఇది భారతదేశం యొక్క ఆర్థిక రాజకీయ పరమైన అస్తిత్వాన్ని దెబ్బతీసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వంశపారంపర్యంగా ఈ దేశాన్ని తమ చేతుల్లో పెట్టుకోని తమ అవసరాలకు అనుగుణంగా రాజకీయ స్వలాభం కోసం ఇష్టరీతిన ప్రజలకు దేశానికి నష్టం చేకూర్చారని అన్నారు. అల్లాహాబాద్ హైకోర్టు తీర్పు 1975 జూన్ 12న హైకోర్టు ఇందిరా గాంధీ 1971లో గెలిచిన లోక్‌సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ప్రకటించిందని సూచించారు. దీనితో ఆమె ఎంపీ పదవిని కోల్పోయారని గుర్తు చేశారు. ఇది ఆమె రాజకీయ భవిష్యత్తుపై ముప్పుగా మారింది. దీని నుండి బయటపడే రాజకీయ ఎత్తుగడనే ఎమర్జెన్సీ అన్నారు. ఇలాంటి సమయంలో నాటి జనతా పార్టీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజ ఉద్యమం చేస్తే నాటి నాయకులను అక్రమంగా జైల్లో పెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. అలాగే మన వికారాబాద్ జిల్లా నుండి నాడు జైలు జీవితం అనుభవించిన నాయకులకుఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు,ముఖ్య నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్ రామ్మూర్తి యాదవ్ కు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చల్లా బ్రదర్స్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మీ ప్రసాద్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ వైద్యునిగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని కరోనా సమయంలో ఎంతో మంది ప్రాణాలు కాపాడాడని అన్నారు. భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# నేడు మంత్రి చేతులమీదుగా శ్రీదేవి థియేటర్ అమీన్ పూర్ రోడ్డు విస్తరణపనులకుశంకుస్థాపన

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 25 (ప్రజాగొంతుక) :



చందానగర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ నేడు మధ్యాహ్నం 03 :00 %గావీ% గంటలకు శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేస్తారని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. చందానగర్ డివిజన్ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, పాత్రికేయ మిత్రులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొని కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. ఎన్నో ఏండ్ల సమస్య త్వరలోనే తీరనుందని ప్రజల సౌకర్యార్థం ప్రజావసరాల దృష్ట్యా శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్డు త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతామని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి సమయం వాహనాల ఇంధనం తగ్గుతుందని ప్రజలకు కొంత సాంత్వన చేకూరుతుందని ఆయన తెలిపారు.



# ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో క్రీడా పోటీలు

నాశ ముక్త్ భారత్ అభియాన్ యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్ 2025.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ట్రైబల్ డిపార్ట్మెంట్ నిర్వహిస్తున్న అండర్ 14 మరియు అండర్ 17 విద్యార్థులకు వాలీబాల్,కబడ్డీ వంటి ఆటల పోటీ నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల కుల్కచర్లలో నిర్వహించిన పోటీలకు ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా డిటిడిఓ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ ఫ్రీ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులకు కొన్ని సూచనలు చేయడం జరిగింది. సమాజంలో ఎంతోమంది డ్రగ్స్ వల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని తెలిపారు. ధూమపానం, మద్యపానం,తంబాకు,గంజాయి వంటి వాటికి అలవాటుపడి తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని మీ ఇంట్లో మీ పేరెంట్స్ కు ఈ విషయాలు తెలియజేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజు,స్పోర్ట్స్ ఇన్చార్జ్ రాజేందర్ రాథోడ్,ఉపాధ్యాయులు గోపాల్, రాములు,సతీష్,రమేష్, నరసింహులు,శ్రీకాంత్,వంశీ, వెంకటయ్య,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.



# ఫలించిన ఎమ్మెల్యే కృషి విడుదలైన రైతుబంధు,

–రైతు ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం,–అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా
–పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తాం పటాన్చెరు ఎమ్మెల్యే , ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జూన్ 25,

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి రైతు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని. అర్హులైన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు అందించడంలో కీలక పాత్ర పోషించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా నిధులు విడుదలైన సందర్భంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు నిధులు విడుదల కాకపోవడంతో వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకుని వెళ్లి. నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రైతు భరోసాతో పాటు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ రైతాంగానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, మతిన్, మల్లేష్ యాదవ్, విఠల్ రెడ్డి, మాధవ రెడ్డి, బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మంత్రి సీతక్కకు ఆర్పీల సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేత
ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 25)సూర్యాపేట:

తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంఘం మెప్మా సంస్థ లో పనిచేస్తున్న ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సూర్యాపేట ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివాసి శిక్షణ తరగతులకు హాజరైన పంచాయతీరాజ్ మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి ఆర్పీల సమస్యలను పరిష్కరించాలంటూ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ఆర్పీల విషయాలను తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్పీలు సుమారుగా ఆరు వేల మంది ఆర్పీలుగా పని చేస్తున్నారని ప్రభుత్వం వారికి నెలకిఆరువేల రూపాయలు నెలకు జీతం అందిస్తున్నారని ఇప్పుడున్న పరిస్థితుల్లో 6 వేలు రూపాయలతో కుటుంబం గడవాలంటే ఆర్పీల చాలీచాలని జీవితాలతో అరకొర పరిస్థితి నిర్వహిస్తున్న ఆర్పీల కుటుంబ జీవనం సాగాలంటే ఎంతో గండంగా ఉందని వారు మంత్రి సీతక్కకు మొరపెట్టుకున్నారు. అదేవిధంగా ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆర్పి లకు హెల్త్ కార్డులు పే స్కేలు 18 వేల రూపాయలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిరుపేదలైన ఆర్పి లను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రి సీతక్కను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు మంత్రాల పద్మ, కోల మంగ, గోనే విజయమ్మ,రహేన, కప్పల పద్మ,ఎస్ కే మీరా, పల్స విజయ,తదితరులు పాల్గొన్నారు.





# చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు.
నాశ ముక్త్ భారత్ అభియాన్ పురస్కరించుకొని యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్ 2025.
ప్రధానోపాధ్యాయులు మావూరుగల్ల బసప్ప.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మావూరుగల్ల బసప్ప ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పీటీలు నిర్వహించినారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ట్రైబల్ డిపార్ట్మెంట్ నిర్వహిస్తున్న అండర్ 14 మరియు అండర్ 17 విద్యార్థులకు వాలీబాల్,కబడ్డీ వంటి ఆటల పోటీ నిర్వహించడం జరిగిందని అన్నారు. యాంటీ డ్రగ్స్ ఫ్రీ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులకు కొన్ని సూచనలు చేయడం జరిగింది. సమాజంలో ఎంతోమంది డ్రగ్స్ వల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని తెలిపారు. ధూమపానం, మద్యపానం,తంబాకు,గంజాయి వంటి వాటికి అలవాటుపడి తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని మీ ఇంట్లో మీ పేరెంట్స్ కు ఈ విషయాలు తెలియజేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 26 జూన్ 2025



## పార్టీ బలోపేతానికిక్లస్టర్‌కమిటీలు
## దుబ్బచెర్లలోప్రచారం కార్యక్రమం

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)

ప్రియతమ నేత,మాజీ శాసనసభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచన్న లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు,పార్టీని బలోపేతం చేసేందుకు నియోజకవర్గంలోని పలు గ్రామాలను క్లస్టర్లుగా విభజించారు.ఈ నేపథ్యంలో, సుభానపూర్,దుబ్బచెర్ల, దిల్వార్ గూడ,అయ్యారావు పెల్లి గ్రామాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటుచేసి,క్లస్టర్ కన్వీనర్‌గా రామచంద్ర రెడ్డి, కోఆర్డినేటర్‌గా పాండురంగారెడ్డి,మరియు 10 మంది సభ్యులతో కూడిన కమిటీని నియమించారు.ఈ కమిటీ భాగంగా ఈరోజు దుబ్బచెర్ల గ్రామాన్ని సందర్శించి,అక్కడి సీనియర్ నాయకులు,గ్రామస్తుల సలహాలు,సూచనలు స్వీకరించారు గ్రామ ప్రజల అభిప్రాయాలు,స్థానిక సమస్యలు,పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలపై చర్చ జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కందుకూరు మండల సోషల్ మీడియా ప్రెసిడెంట్ ఎగ్గిడి జగదీశ్వర్ కురుమ,పలాస శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పార్టీని గ్రామీణ స్థాయిలో మరింతగా మద్దతు పొందేందుకు,ఈ తరహా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగనున్నాయని క్లస్టర్ కమిటీ సభ్యులు తెలిపారు.




## హత్యయత్నం కేసునమోదుచేయాలి

జర్నలిస్ట్ పై చేయి చేసుకున్న కాంగ్రెస్ నాయకులపై
సీనియర్ జర్నలిస్ట్ ఎర్రం స్వామి యాదవ్ మంగపేట // ప్రజా గొంతుక // :

ములుగు జిల్లా తాడ్వాయి మండలం ఏబీఎన్ విలేకరిపై దాడీకి పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై హత్యయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీనియర్ జర్నలిస్టు ఎర్రం స్వామి యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల వర్కింగ్ జర్నలిస్టులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి సూపరిండెంట్ పార్థసారథికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరడంలో కాంగ్రెస్ నాయకులు అవకతవకలకు పాల్పడితే తాడ్వాయి ఏబీఎన్ విలేకరి చల్లగొండ శ్రీకాంత్ రెడ్డి వార్తలు ఇస్తే అధికారంలో ఉన్న పార్టీ తప్పులను సరిచేసుకోవలసిందిపోయి పాత్రికేయుడిపై భౌతిక దాడులకు దిగడం దారుణమన్నారు. ఈ దాడిని జర్నలిస్టులంతా ముక్త ఖంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నామని దాడికి పాల్పడిన నార్లాపూర్ కు చెందిన ఐదుగురు కాంగ్రెస్ నాయకులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు దర్మపురి శ్రీనివాస్, మేడ ఆదినారాయణ, వడ్లకొండ వీరయ్య, వడ్లకొండ శ్రీనివాస్, కురిమిల్ల శ్యామ్, ఇప్పలపల్లి రమేష్, అక్కపెల్లి నరేష్, ఇప్పాల నరేష్, పల్లాపు రమేష్, పవన్ కుమార్, మధుకర్, నూతి వెంకటేశ్వర్లు, శివ, మహేష్ పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధన సమితి
## రాష్ట్ర కార్యవర్గ సమావేశం
## హైదరాబాద్‌లో జయప్రదంగా

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఈ పద్మారావు కాపు జూన్ 25:




హైదరాబాదులోని హిమాయత్ నగర్‌లో గల రాజబహదూర్ గౌర్ హాల్లో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది.ఈ సమావేశంలో బీసీ వర్గాల హక్కుల సాధన,రాజకీయ ప్రాతినిధ్యం, విద్య,ఉద్యోగాల్లో న్యాయమైన వాటా అంశాలపై విస్తృతంగా చర్చించారు.సభకు శాసనమండలి సభ్యులు కామ్రేడ్ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు,ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ధూళిపాళ ధనుంజయ నాయుడు,రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నేదునూరి రాజమౌళి సమావేశానికి నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఆఫీస్ బేరర్స్ అయిన కామ్రేడ్ పల్నాటి యాదయ్య,కామ్రేడ్ బొడ్డుపల్లి కృష్ణ,కామ్రేడ్ చింతకింది కుమారస్వామి,కామ్రేడ్ ప్రమీల,కామ్రేడ్ పి. బాలయ్య,కామ్రేడ్ బత్తిని సదానందం,కామ్రేడ్ రమేష్ తదితరులు పాల్గొని బీసీల హక్కుల కోసం నడుస్తున్న ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు.సమావేశం అనంతరం భావి కార్యాచరణపై నిర్ణయాలు తీసుకుని,బీసీ వర్గాల ప్రయోజనాలను సాధించేందుకు సమితి ముమ్మరంగా కృషి చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## డాక్టర్ రామ్మూర్తి యాదవ్ కు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోడి సైదులు యాదవ్
ప్రజా గొంతుక న్యూస్, (జూన్,25)సూర్యాపేట:



రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, శ్రీకృష్ణ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దురాజ్ పల్లి పెద్దగట్టు మాజీ చైర్మన్ కోడి సైదులు యాదవ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ వైద్యునిగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని కరోనా సమయంలో ఎంతో మంది ప్రాణాలు కాపాడాడని అన్నారు. భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ద్విచక్ర వాహన దొంగల ముఠా అరెస్ట్....
## అడిషనల్ డీసీపీ ఉదయ్ కుమార్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 25 (ప్రజాగొంతుక) :



నగరంలో పోలీసుల కలుగప్పి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా ద్విచక్ర వాహన దొంగల ముఠాను మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని కటకటాల వెనక్కి నెట్టారు వారి వద్ద నుండి 25 లక్షల విలువ చేసే 15 ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నారు, ఈ సందర్భంగా బుధవారం మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాదాపూర్ జోన్ అడిషనల్ డిసిపి కేసుకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, నల్గొండ వేణు, గంగాధర్ లు ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతూ ఉంటారు. చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పిన ఈ నలుగురు తమ విలాసవంతమైన జీవితాలకు సరిపడా డబ్బు సంపాదించటానికి ద్విచక్ర వాహన దొంగతనాలను ఎంచుకున్నారు మద్యానికి బానిసలైన ఈ నలుగురు సభ్యుల ముఠా నగరంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళం వేయని ద్విచక్ర వాహనాలను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతుంటారని వాటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తక్కువ ధరకు అమ్మి ఆ డబ్బులతో జలసాలు చేస్తుంటారని నగరంలోని బేగంపేట్ కెపిహెచ్బి చందానగర్ మాదాపూర్ మియాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ నెల పదవ తారీకు మియాపూర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో ఓ బైక్ చోరి పై వచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టి ఈ నలుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాల చిట్టా బయటపడింది. వరుస ద్విచక్ర వాహన దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మియాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి, కుమార్ ను డిఐ.రమేష్ నాయుడును క్రైమ్ సిబ్బందిని డీసీపీ ఉదయ్ కుమార్ మియాపూర్ ఎసిపి శ్రీనివాస్ కుమార్ అభినందించారు.



## జర్నలిస్టుల సమస్యలు
## సానుకూలంగా పరిష్కరించండి

ప్రజా గొంతుక హైదరాబాద్ జూన్ 25 : జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమీషనర్ ప్రియాంకను కలసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర కోశాధికారి పాపని నాగరాజు, రాష్ట్ర నాయకులు ముత్యం ముఖేష్ గౌడ్, అశోక్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.



## పేదలకు సిఎంఆర్ఎఫ్ వరం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 25 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ కి చెందిన సుధారాణి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సిఎంఆర్ ఎల్ఓసి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన ఎమ్మెల్యే గాంధీ. అనంతరం ఎమ్మెల్యే గాంధీ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

## నిర్మాణానికి స్థలం పరిశీలన



ప్రజాగొంతుక పాపన్నపేట/జూన్ 25నూతన గ్రామపంచాయతీ లుగా మారుతున్న గ్రామాలకు ప్రభుత్వ పరంగా పనులు ప్రారంభమాయ్యాయి.మండల పరిధి లోని తమ్మాయి పల్లి,కందిపల్లి,జయపురం,శేరిపల్లి గ్రామాలలో డంపింగ్ యార్డు నిర్మాణానికి స్థలాల పరిశీలన జరిగింది.పంచాయతీ కార్యదర్శులు,రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో ఈ ప్రక్రియ విధుల్లో పాల్గొన్నారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 4 గ్రామాలలో సంబంధిత పనులను నిర్వహిస్తామని ఎంపీడీఓ విష్ణువర్ధన్ వెల్లడించారు.ఇకా నుండి 40 గ్రామపంచాయతీలలో పాలన సాగనుంది.

## రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన ఎద్దు హరీష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ సందర్భంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ వారిని శాలువాలతో సన్మానం చేయడం జరిగింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మాదక ద్రవ్యల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులచె అవగాహన కార్యక్రమం.. ఎస్సై దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపొత్కపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పొత్కపల్లి ప్రధాన రహదారిలో ఫ్లాష్ మాబ్/ నృత్య ప్రదర్శన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ,, మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. ఈరోజు ఇక్కడ తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఎక్కువ సమయం స్కూల్స్, హాస్టల్ లలో ఉంటారు కావున ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూన్న వారిపై కేసులు నమోదు చేశాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు స్థానికులు పాల్గొన్నారు.






# నన్ను కాపాడండి మహా ప్రభు

## కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు



ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్) పరిగి నియోజకవర్గ,రాజకీయంగా ఎదుర్కోలేక ఉమెన్ రైట్స్ సర్వీస్ పేరుతో బెదిరింపులు,గతంలో నాన్ను దాడికి ప్రయత్నం నాకు నా కుటుంబ సభ్యులకు ఓ వ్యక్తి నుండి నాకు ప్రాణహాని ఉంది అని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఎస్ ఆంజనేయులు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వికారాబాద్ జిల్లా (ఉమెన్ రైట్స్ సర్వీస్) హెచ్ ఆర్ పి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అని చెప్పుకునేఓ వ్యక్తికి సొంత గ్రామంలో ఏ ఒక్కరికైనా న్యాయం చేశాడా గ్రామంలో మోడల్ స్కూల్ కు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నిధులనుండి 10 లక్షల సీసీ రోడ్డు వెయ్యమని చెప్తే వేయడం జరిగింది,అది నా తప్పా నా ఇంటికి కోరకు వెయ్యలేదు కదా అలాగే పిర్ల మసీదులో పీర్ల పండుగ జరుపుకోవడం ఆనాదిగా వస్తున్న పండుగ అట్టి పండుగ సందర్భంగా పిర్లా మసీదులో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారి నిధుల నుండి హైమాక్స్ లైట్స్ వేయించడం జరిగింది అది నా తప్పాగతంలో ఓ వ్యక్తి నా కుటుంబం రాజుల కుటుంబం మేము 500 ఎకరాల భూసాములం అని బెదిరింపులు గ్రామ చెరువు మాదే గ్రామంలోని భూమి మాది అనీ గ్రామస్తులకు బెదిరింపులు చేసేవారు అని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం జీవో ప్రకారం ఏఎంసి మార్కెట్ చైర్మన్ గానియమించినందుకు కొందరు రాజకీయ నాయకులతో కొమ్ముకు ఐ నా యొక్క ఇమేజ్ ని డామేజ్ చేయడానికి వాడుతున్న అస్త్రం ఫేక్ హెచ్ ఆర్ పి ఎస్ చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో ను వ్యతిరేకిస్తున్న వ్యక్తి హెచ్ ఆర్ పి ఎస్ను అని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోనీనాకు న్యాయం చేయగలరని మనవి అని అన్నారు.

